


రక్తంతో నామ ఫొటో పెయింటింగ్ 8లో



మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
శుక్రవారం | 17 | మార్చి | 2023 | పేజీలు : 13

# రైతుల కంట కన్నీరు

**అకాల వర్షంతో నేలకొరిగిన మొక్కజొన్న...**
**కల్లాలలో తడిసిన మిర్చి..**
**అయోమయ స్థితిలో రైతులు..**
**ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి :**
**టిడిపి మండల అధ్యక్షులు తాతా సుధాకర్**



**కొణిజర్ల మర్చి 16 (మనం న్యూస్ ):** కొణిజర్ల మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం సాయంత్రం బలమైన గాలులుతో కూరిసిన అకాల వర్షానికి మొక్కజొన్న పంటలు నేలకొరగా,వివిధ కల్లాలలో ఎండబోసిన మిర్చి తడిసిపోవడంతో,అరుగాలం కష్టపడి వేల రూపాయలు వెచ్చించి పండించినా చివరకు పంట చేతికి వచ్చే సమయానికి వక్కసారిగా కురిసిన అకాల వర్షానికి, మొక్కజొన్న పంటలు నేలమట్టం కావడంతో పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారు.



గోపవరం గ్రామానికి చెందిన రైతు ఈశ్వరం ఖాజారు వేసిన ఐదు ఎకరాల మొక్కజొన్న మొత్తం నేలమట్టం వడంతో భారీ నష్టం వచ్చిందని ఆవేదనకు గురవుతున్నాడు .ఈ సందర్భంగా కొణిజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా సుధాకర్ మాట్లాడుతూ అకాల వర్షానికి నష్ట పోయిన మొక్కజొన్న రైతులు వక్కొక్క యకరానికి యాభై వేలు పెట్టుబడి పెట్టి పండించినా చివరికి పంట చేతికి వచ్చే సరికి అకాల వర్షానికి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండడం బాధాకరం ప్రభుత్వం మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి వక్కో యకరానికి యాభై వేలరూపాయలు నష్ట పరిహారాన్ని తక్షణమే సాయం చేసి రైతుల కన్నీళ్లు తుడిచి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినారు.



## నేలమట్టమైన మొక్కజొన్న పంట

**బోనకల్ మార్చి 16 (మనం న్యూస్) :** మండలంలో అకాల వర్షం తో రైతు కు కన్నీళ్లు సర్పంచ్ బాగం శ్రీనువాసరావ గోవిందాపురం ఏ ఆళ్ళపాడు మొక్కజొన్న రైతులు లకు అకాల వర్షం కన్నీళ్లు మిగిల్చింది అని సర్పంచ్ బాగం శ్రీనువాసరావు వాపోయారు మొన్నటి వరకు సాగర్ కాలువ నీళ్ల రాక నానా ఇబ్బందుల లకు రైతు లు గురయ్యారు గాలి వాన లకు మొక్క జొన్న నెల మట్టం అయింది రైతులు లకు అకాల వర్షం కన్నీళ్లు మిగిల్చింది అని సర్పంచ్ బాగం శ్రీనువాసరావు వాపోయారు ప్రభుత్వం మొక్కజొన్న రైతులు లను అందుకోవాలని కోరారు అధికారులు స్పందించి రైతులు లను అదుకొవాలని కోరారు.

# రేబిస్ వ్యాధిరహిత ప్రాంతాలే లక్ష్యం

**మున్సిపాలిటీలు, పంచాయతీలదే బాధ్యత : కలెక్టర్ విపి గౌతమ్**



**ఖమ్మం, మార్చి16(మనం బ్యూరో) :** రేబిస్ వ్యాధిరహిత ప్రాంతాలుగా చేయుట మునిసిపాలిటీ, గ్రామ పంచాయతీల బాధ్యత అని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్, జంతు జనన నియంత్రణ కేంద్రాలు, కుక్కల స్టేరిలైజేషన్ లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వీధి కుక్కల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీధి కుక్కలు దాడికి యత్నించినప్పుడు భయపడి పరుగెత్తకూడదని, ఎదురుగా నిలబడాలని, చిన్న పిల్లలను ఒంటరిగా కుక్కల గుంపు వద్దకు వెళ్లకుండా నిరోధించాలని అన్నారు. పిల్లలు ఉన్న కుక్కతల్లులకు దూరంగా సంచరించాలన్నారు. వీధి కుక్కలకు ఆహారం జనసందోహం లేనిచోట, నిర్ణీత సమయంలో అందించాలన్నారు. మధ్య కాకుండా, దూరంగా ఇవ్వాలని ఆయన తెలిపారు. కుక్క కరిస్తే వెంటనే సబ్బుతో గట్టిగా ఒత్తి కడిగి సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి రేబిస్ వ్యాధి నిరోధక టీకా వేయించుకోవాలని విద్యార్థులకు, ప్రజలకు తెలపాలని అన్నారు. కుక్కల బారిన పడకుండా రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, చేయకూడని పనులపై స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్లు, ఫంక్షన్ హాళ్లు, రెస్టారెంట్ల వద్ద కుక్కల పట్ల జాగ్రత్త, చేసే, చేయకూడని పనులకు సంబంధించి రూపొందించిన పోస్టర్ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జంతు జనన నియంత్రణ ఖమ్మం పట్టణంలోని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ లో చేపట్టుట జరుగుచున్నది, ఇప్పటికి 3,658 కుక్కలకు ఆపరేషన్లు చేసినట్లు తెలిపారు. మిగతా మునిసిపాలిటీలు, మేజర్ గ్రామ పంచాయతీల్లో భవనాలు గుర్తించి, నెలాఖరులోగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, వచ్చే నెల నుండి ఆపరేషన్లు నిర్వహించేలా చూడాలని, 6 నెలల్లో జిల్లాలోని వంద శాతం కుక్కలకు ఆపరేషన్లు చేపట్టేలా లక్ష్యం పెట్టుకోవాలని ఆయన తెలిపారు. వీధి కుక్కలా బెడదను దృష్టిలో ఉంచుకొని చికెన్, మటన్ షాపులు, ఫంక్షన్ హాళ్ల నుండి వచ్చే వ్యర్థాలను బయట వేయకుండా ఏజెన్సీ నిర్వహకులు తీసుకుపోయేలా పర్యవేక్షించాలన్నారు. పార్కులు తదితర ప్రదేశాల్లో కుక్కల కొరకు నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రులు, ప్రాంతాల వారిగా కుక్క కాటు కేసుల నమోదు వివరాలు సమర్పించాలని, ఎక్కువ కేసులు వచ్చిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. జిల్లా ప్రధాన 2లో...

## హత్ సే హత్ యాత్ర కు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**జెండా ఊపి వాహనాలు ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్**



**ఖమ్మం, మార్చి 16(మనం బ్యూరో) :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం సీఎల్పి నేత మధిర శాసన సభ సభ్యులు మల్లు భట్టి విక్రమార్క చెప్పట్టబోయే హత్ సే హత్ యాత్ర లో పాల్గొనేందుకు జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు భారీగా తరిలి వెళ్ళారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. యాత్రకు బయల్దేరి వెళ్ళిన ఆయన హైదరాబాద్ శివారు ప్రాంతంలో భట్టి విక్రమార్క ను కలిశారు. ఈ సదర్భంగా ఖమ్మం జిల్లా తరపున రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయడం జిల్లా కే గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీ సీసీ సభ్యులు రాయల నాగేశ్వర్ రావు, వడ్డే నారాయణ, పుచ్చకాయలు వీరభద్రం, మాలోత్ రందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,సయ్యద్ హుస్సేన్,జిల్లా కాంగ్రెస్ నాయకులు భానోత్ బాలాజీ నాయక్, డాక్టర్ రవి, మద్ది వీరా రెడ్డి, మల్లెల అజయ్, బోజడ్ల సతీష్, జిల్లా లోని బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగ నోట్ల ముఠాను అదుపులోకి తీసుకున్న ఆంధ్రా పోలీసులు

## –9 మందిలో 5 గురు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు

## – 44 లక్షల 50 వేల రూపాయల దొంగనోట్లు స్వాధీనం

**కొత్తగూడెం క్రైం, మార్చి 16 (మనంన్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు సబ్ డివిజన్లో దొంగ నోట్లు చలామణి చేస్తున్న ఓ మహిళతో సహా 9 మంది సభ్యులు గల ముఠాను చింతూరు సబ్ డివిజన్ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గురువారం చింతూరులో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, రంపచోడవరం ఓఎస్డి కృష్ణ కాంత్ చింతూరు అడిషనల్ ఎస్పీ మహేశ్వర్ రెడ్డి లు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన పొదిల మురళి, జంగం శ్రీనివాస్, కటారి సామ్రాజ్యం, గొడుగళ్ళ కిరణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా మాచర్ల కు చెందిన వేముల పుల్లారావు, ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన కొనకల్ల చిట్టిబాబు, పల్నాడు జిల్లా దుర్గి గ్రామానికి చెందిన పొదిలి శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట అచ్యుతాపురం గ్రామానికి చెందిన పాకనాటి నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఉప్పల్ కు చెందిన పసుపులేటి ఉమేష్ చంద్రలో ఒక ముఠాగా ఏర్పడి గత కొద్ది రోజులుగా దొంగ నోట్లను చలామణి చేస్తూ, అమాయకులను మోసగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. వీరందరూ ఒక ముఠాగా ఏర్పడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేంద్రంగా దొంగ నోట్లను ముద్రిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. దొంగ నోట్ల ముద్రణకు కావలసిన పెట్టుబడిని గొడుగుల్లా కిరణ్ కుమార్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ ముఠాలోని సభ్యులు పాల్వంచ,



భద్రాచలం, ఎటపాక, సారపాక, నెల్లిపాక, వీఆర్ పురం, రేఖపల్లి, కూనవరం, చింతూరు, కుంట తదితర ప్రాంతాలలో దొంగ నోట్లను చలామణి చేస్తూ అమాయకులను మోసపుచ్చుతూ లక్షల రూపాయలను అర్జిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీఆర్ పురం ఎస్సై దుర్గాప్రసాద్ తనకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, ఎటపాక సీఐ గజేంద్ర కుమార్, కూనవరం ఎస్ఐ వెంకటేష్ లు సంయుక్తంగా బుధవారం వీఆర్ పురం మండలంలోని రేఖపల్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ, భద్రాచలం ప్రాంతాలలో ఏకకాలంలో ఆకస్మిక దాడులు జరిపి 9 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 44 లక్షల 50 వేల రూపాయలు నకిలీ నోట్లను స్వాధీనపర్చుకోవటం జరిగిందని పోలీసులు తెలిపారు. నకిలీ నోట్ల ముఠా ఎక్కువగా రద్దీగా ఉన్న ప్రదేశాలు చీకటి పడిన తరువాత జరిగే వ్యాపారాల వద్ద ఈ దొంగ నోట్లు మారుస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు.

# సుబ్లేడు ఉన్నత పాఠశాలలో' చేపల కూర'తో పౌష్టిక ఆహారం

**తిరుమలాయపాలెం, మార్చి 16 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని గురువారం సుబ్లేడు గ్రామ పెద్ద చెరువులో చేపలు పడుతున్న సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల కోరిక మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులందరికీ చేపల కూరతో భోజనం పెట్టడం జరిగినది ఈ భోజన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పోలే పొంగు సంజీవయ్య చేతులమీదుగా ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ చేపలలో మనిషి ఆరోగ్యానికి కావలసిన మంచి విటమిన్స్ ఎక్కువగా ఉన్నాయని చేపలు తినటం వలన కంటి చూపుకు చాలా మంచిదని, విద్యార్థులపై అభిమానంతో మంచి పౌష్టిక ఆహారం అందించిన ఎస్ఎంసి చైర్మన్ కి అభినందనలు తెలియజేశారు, ఇలాంటి మంచి కార్యక్రమాలను గ్రామంలోని పెద్దలు దాతలు నెలలో ఒక రోజున పౌష్టికాహారాన్ని ఏర్పాటు చేయుటకు ముందుకు రావాలని అన్నారు ఎస్ఎంసి చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు ఎల్లప్పుడు సహాయ, సహకారాలు, అందించాలని, పదవ తరగతి పరీక్షలు త్వరలో జరగనున్నందున పరీక్ష కేంద్రాలలో అనుసరించవలసిన క్రమశిక్షణ పద్ధతులను తెలియజేసి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా చూడాలని అన్నారు మంచి ఆహారాన్ని అందించే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందని ఆనందాన్ని వెలబుచ్చారు విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని లక్ష్యంతో చేపల కూరతో



రుచికరమైన ఆహారం అందించినందుకు విద్య కమిటీ చైర్మన్ వీరయ్య కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చామకూరి పార్థసారథి, పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పాఠశాలలో మెనూ ప్రకారం వంటలు చేసిన అదనంగా చేపల కూరను వండించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు కీసర సంకీర్తన రెడ్డి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు విద్యార్థులతో గ్రామ సర్పంచ్ ప్రతిరోజు మధ్యాహ్న భోజన విషయాలపై ముచ్చటించారు. విద్యార్థినీ విద్యార్థులు చాపల కూరతో చాలా సంతృప్తిగా తిన్నామని మా జీవితంలో మర్చిపోని రోజు అని ఈ సందర్భంగా మా ఎస్ఎంసి చైర్మన్ కామల్ల వీరయ్య కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గ్రామ పెద్దలు సర్పంచ్ తో విద్యార్థిని విద్యార్థులు అన్నారు.

# చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు..

## చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు..

**వైరా, మార్చి 16(మనం న్యూస్) :** వైరా .లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ సెంటర్ లో రామాలయం పక్కన ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి లయన్స్ సభ్యులు ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆనంతరం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువతకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శప్రాయుడని ఆయన స్ఫూర్తిగా తీసుకొని యువత అని రంగాల్లో రాణించాలని అన్నారు. పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు అనిఅన్నారు .. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలర్పించిన ఉన్నతమైన వ్యక్తి అన్నారు . భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహాపురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. జయంతి వేడుకలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు. కోదండ రామాలయం చైర్మెన్ మిట్టపల్లి సత్యం బాబు.



ఆర్యవైశ్య మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రాయల అన్నపూర్ణ గజ్జలమణి,రాయల విజయలక్ష్మి ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు వనమా వెంకటేష్ గజ్జల కృష్ణమూర్తి యంద్రపుడి శంకర్రావు తెల్లాకుల సందీప్ కిషోర్ తదితరులు విగ్రహానికి పూల మాల లువేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# పాదయాత్రకు కదలిన కాంగ్రెస్ శ్రేణులు

**నేలకొండపల్లి, మార్చి 16(మనం న్యూస్) :** సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కు టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వర రావు అధ్వర్యంలో పాలేరు నియోజకవర్గం నుంచి కార్లు,



బస్ లల్లో ఆదిలాబాద్ కు భారీగా తరలి వెళ్లారు. పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు .జరిపోతుల ఆంజని. నాగేశ్వరరావు. చిన్న నాయక్. యాతాకుల శ్రీనాథ్ .పగిడికత్తుల సుదర్శన్ .తేజావత్ బాబు .హరి పాల్గొన్నారు.

# 17వ వార్డు లో కంటి వెలుగు ప్రారంభం

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 16 (మనంప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు, శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు 17వ వార్డు న్యూ గొల్లగూడెం



ప్రగతి నగర్ లో కౌన్సిలర్ గుమ్మడెల్లి కళ్యాణి అధ్యక్షతన 17వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో కంటి వెలుగు డాక్టర్ గారు ఏఎన్ఎం , చందు అంగన్వాడి టీచర్స్ ఆర్ పి, ఆశా వర్కర్లు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ రిసెప్షన్ ఆఫీసర్ గా అవార్డు అందుకున్న మధిర రూరల్ పిసి మాధవి

**మధిర,మార్చి16(మనం న్యూస్):** హైదరాబాదులో తెలంగాణ పోలీస్ అకాడమీ బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ చేతుల మీదుగా ఖమ్మం జిల్లా నుంచి ఉత్తమ రిసెప్షన్ ఆఫీసర్లుగా మధిర రూరల్ పోలీస్ కానిస్టేబుల్ మాధవి, బోనకల్ పోలీస్ స్టేషన్ లక్ష్మి కుమారి అవార్డు అందుకున్నారు. ఈ ఉత్తమ అవార్డు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదిదారుని రిసీవ్ చేసుకోవడంలో,



వాళ్లకి సలహాలు సూచనలు ఇవ్వడంలోను, ఆన్లైన్ వర్క్ పెండింగ్ లేకుండా చూడటంలో తదితర పనులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన అందుకుగాను అందుకున్నారు. ఈసందర్భంగా మధిర ,బోనకల్ స్టేషన్ పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# రాయలకు నివాళులర్పించిన ఎమ్మెల్సీ తాత

తిరుమలయపాలెం, మార్చి 16 (మనం న్యూస్) : తాను నమ్మిన సిద్ధాంతానికి తుది శ్వాస వరకు కట్టుబడి పని చేసిన రాయల నాగేశ్వరావు ధన్యుడని నిబద్ధత గల నాయకునిగా ఆయన పేరొందారని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తెలిపారు గురువారం పిండిప్రోలు గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలవమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో



టిఆర్ఎస్ జిల్లా నాయకులు తాతా రవీందర్ ఎంపీటీసీ పులు గుజ్జు వెంకటేశ్వర్లు గ్రామ శాఖ అధ్యక్షులు పరికిపల్లి చంద్రశేఖర్ దొడ్డ గురవయ్య చామకూరి వెంకన్న గోకినపల్లి వెంకన్న మండల యూత్ నాయకులు వెంకట్ జక్కుల సురేష్ గోకినపల్లి సహదేవ్ అసలాది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సు, ఆటో ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు..

**వైరా, మార్చి 16(మనం న్యూస్) :** వైరా మండల పరిధిలోని స్టేజి పినపాక సమీపంలో ఆర్టీసీ బస్సు ఆటో ఢీకొని ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాల పాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది.. కేజీసిరిపురం గ్రామానికి చెందిన నారపోగు రాజారావు కు గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు వైరా ఎస్సై వీరప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# రేబిస్ వ్యాధిరహిత ప్రాంతాలే లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)** ఆసుపత్రి, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ అందుబాటులో ఉందన్నారు. వీధి కుక్కల సంబంధిత ఫిర్యాదులకు ఖమ్మం నగర పాలక సంస్థ లో ఏర్పాటుచేసిన కాల్ సెంటర్ 6301859174, 7901298265 లకు సంప్రదించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జెడ్పి సీఈఓ వివి. అప్పారావు, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి వేణు మనోహర్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, డిఆర్డీఓ విద్యాచందన, జిల్లా సంక్షేమ అధికారిణి సంధ్యారాణి, డివిజనల్ పంచాయతీ అధికారులు పుల్లారావు, ప్రభాకర్ రావు, మునిసిపల్ కమీషనర్లు రమాదేవి, సుజాత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



**సత్తుపల్లి టౌన్, మార్చి 16 ( మనం న్యూస్):** సాగర్ జలాలు, పెనుబల్లి మండలం లంకసాగర్, వేంసూరు మండల ఆయకట్టులకు చేరటంతో క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పర్యవేక్షణ చేసిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య .సాగర్ జలాలు పంట పొలాలకు అందడంతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన రైతులు.నాగార్జునసాగర్ ఎన్ఎస్పీ జలాలు సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ, కల్లూరు,పెనుబల్లి వేంసూరు మండలాల్లోని ఆయకట్టులకు అందక పంటలు ఎండిపోతున్నాయని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దృష్టికి రైతులు తీసుకురాగా, హుటా హుటిన అధికారులతో పంట పొలాలను పరిశీలించి, అధికారుల సమన్వయ లోపాలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకునే విధంగా జిల్లా మంత్రివర్యులు, కలెక్టర్ సమక్షంలో రివ్యూ ను నిర్వహించి రాష్ట్ర జల వనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ నాగేంద్ర కుమార్ తో , తదితర సంబంధిత డి ఈ లు, ఏ ఈ లతో మూడు రోజులు పాటు మండలాలలో పంట పొలాలను పరిశీలించి,తక్షణ చర్యలతో నీటి విడుదల చేయగా, పంట పొలాలకు నీరు అందగా స్థానికంగా పర్యవేక్షణ చేస్తున్న పెనుబల్లి మండల డి .ఈ రామారావు, ఏ .ఈ కిరణ్ ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లంకసాగర్ వద్ద కలిసి వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అధికారుల వల్ల జరిగిన సమన్వయల లోపాలను సరిచేసి పంట పొలాలకు నీళ్లు విడుదల చేయడంతో పూర్తిస్థాయిలో పంట పొలాలకు నీరు అందే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షణ చేస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. రైతులు అధికారులకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా లంక సాగర్ గ్రామంలో పలువురు రైతులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించిన 42 కోట్ల రూపాయల పనులకు శిలాఫలకం ఏర్పాటు చేయాలి

### – పనులు ప్రారంభించాలని వినతి పత్రం



**భద్రాచలం, మార్చి 16 (మనం న్యూస్) :** పట్టణం యందు భారత రాష్ట్రపతి ఆదివాసి మహిళా ద్రౌపతి ముర్మా ప్రారంభించిన 42 కోట్ల రూపాయల పనులకు శిలాఫలకం ఎర్పాటు చేయాలి, పనులు ప్రారంభించాలని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వహణధికారి కి భారతీయ జనతా పార్టీ తరుపున వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్ కుమార్ వెంకటాపురం ఎంపీపీ మాట్లాడుతూ దేశంలో అత్యున్నత పదవిలో ఉన్న భారత రాష్ట్రపతి ఆదివాసి మహిళ ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలానికి మొట్టమొదటిసారిగా విచ్చేసి ,భద్రాచల రామాలయ అభివృద్ధి కొరకు ప్రసాద్ పథకంలో 42 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన చేసి 3నెలలు అవుతున్న నేటికీ శిలాఫలకం పెట్టకపోవడం పనులు ప్రారంభించకపోవడం చాలా బాధాకరమని,రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే భారత రాష్ట్రపతి శంకుస్థాపన చేసిన పనులకు శిలాఫలకం ఏర్పాటు చేయట్లేదని,పనులు ప్రారంభించట్లేదని,సీఎం కేసీఆర్ గడచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో ఒక్క రూపాయి కేటాయించకుండా భద్రాచల రాముడితో నాకు సంబంధం లేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని,దేశంలో అత్యున్నత పదవి లో ఉన్న భారత దేశ ప్రథమ పౌరురాలు ఆదివాసీ మహిళా అయినందువలన శంకుస్థాపన చేసి మూడు నెలలు కావస్తున్న నేటికీ శిలాఫలకం ఏర్పాటు చేయట్లేదని, ఇది యావత్ ఆదివాసీ సమాజానికి చాలా అవవమనకరమనిఅన్నారు. భారతీయ జనతా పార్టీ నిధులు ఇస్తున్న కూడా పనులు ప్రారంభించకుండా అభివృద్ధికి అడ్డం పడుతున్నారని, సీఎం కేసిఆర్ 1000 కోట్లు ఇస్తానని మాయ మాటలు చెప్పడం తప్ప ఇచ్చేదేమిలేదని, భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి భారతీయ జనతా పార్టీ తోటే సాధ్యమవుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, ఓ.బి.సి మోర్చ జిల్లా కార్యదర్శి కేశవ, ఓ.బి.సి మోర్చ మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టిశ్రీరాములు జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా




**దమ్మపేట, మార్చి 16 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట మండల కేంద్రంలో దమ్మపేట గ్రేటర్ వాసవి క్లబ్ మరియు మండల ,పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన పొట్టి శ్రీరాములు గారి జయంతి వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిదులు మరియు నాయకులతో కలిసి అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో మనం పాల్గొనడం చాలా మంచి కార్యక్రమాన్ని ఇలాంటి మహనీయులను మనం ఎప్పటికీ స్మరించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వర రావు,ఎంపీపీ మల్లికార్జున్ రావు,సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, కోయ్యల అచ్యుత్ రావు,ఉప సర్పంచ్ దారా యుగంధర్,రమేష్,, సత్తిపండు,దారా ప్రసాద్,పసుమర్తి రామభద్రరావు సాయి రామ్,తదితరులు పాల్గొన్నార

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభం



**భద్రాచలం, మార్చి 16 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన ఇంటింటికి తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విషయం అందరికీ తెలిసినదే. గురువారం నాడు భద్రాచలంలో టిడిపి సీనియర్ నాయకులు ఖమ్మంపాడు సురేష్ ఇంటి దగ్గర మొదటి సభ్యత్వం సురేష్ ఇచ్చి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ అబ్జర్వర్ రాజు నాయక్, కొండపల్లి రామచంద్రయ్య ,ప్రేమ్చంద్ ఇమామ్ ముఖ్యఅతులుగా రావడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ తెలంగాణకు సంక్షేమ పథకాలు అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనాని తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వయోగం కోసం అందరు కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల అధ్యక్షులు షేక్ అజీమ్, కార్యదర్శి తాలూరు చిట్టిబాబు, సీనియర్ నాయకులు కొడాలి శ్రీనివాస్ ,ఖమ్మంపాటి సురేష్ ,కుంచాల రాజారాం, కోనేరు రాము, చుక్కమ్మ ,శశిధర్ ,అడ్వకేట్ రాంబాబు, రామకృష్ణ ,ప్రవీణ్ ,చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, మార్చి 16 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట (నియోజక వర్గం), దమ్మపేట(మండలం), మందలపల్లి ప్రకాష్ నగర్ కాలనీలో 2018 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎంఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 25 లక్షల.రూ నిధులు మంజూరు చేయించి ఈరోజు సీసీ రోడ్డు పనులను అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని,ఇచ్చిన హామీ ప్రకారం మందలపల్లి పంచాయతీకి అనేక నిధులు కేటాయించడం జరిగిందనీ.సుమారు 1కోటి 40లక్షలతో మన మందలపల్లిలో సీసీ రోడ్లు పోయడం జరిగిందనీ.బీఆర్ఎస్(ముఖ్యమంత్రి కేసీఆర్ గారి) ప్రభుత్వంలో నే అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని.పని చేసే వారిని ప్రజలు మరవకూడదని అన్నారు. సిసి రోడ్డు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు మందలపల్లి ప్రకాష్ నగర్ కాలనీలో ఎమ్మెల్యేకి మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు తదనంతరం శాల తో సత్కరించి పూలమాలలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు,రైతు బంధు జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, ఎంపీటీసీ అజెయ్,శ్రీను, సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, మడివి దుర్గ,రూప సింగ్, కోయ్యల అచ్యుత్ రావు,కో ఆప్షన్ సభ్యులు బుడే, ఉప సర్పంచ్ గారపాటి సూర్యనారాయణ,దారా యుగంధర్,మన్నెం అప్పారావు,ఆకుల కృష్ణారావు,నలగుళ్ళ సత్యనారాయణ, చిన్నంశెట్టి సత్యనారాయణ, రావూరి వీరయ్య,సొడెం గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన రామ్మూర్తి నాయక్



**వైరా, మార్చి 16 (మనం న్యూస్) :** వైరా లోని పలు కుటుంబాలను టిపిసిసి సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావులు పరామర్శించారు. మున్సిపాలిటీ పరిధిలోని రేచర్ల బజార్ నందు కంటి నరాల బాధతో ఆపరేషన్ చేయించు కున్న కంభంపాటి సాంబయ్య ను, అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న రేచర్ల రాఘవమ్మను, రేచర్ల విశ్వనాథంను వారు గ్రామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు కుటుంబాలకు అండగా ఉంటా మనీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుకట్ల సంతోష్,రేచర్ల రాముడు, కట్ల నాగరాజు, కట్ల శ్రీకాంత్. తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట, మార్చి 16 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి తాసిల్దార్ ఎం స్వామి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం ముఖ్యమంత్రి కెసిఆర్ ను ఎట్టి పరిస్థితుల్లో మనం మరచిపోకూడదు అని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు అదేవిధంగా నా ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవ చేస్తానని అభివృద్ధి చూసి మీరు ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికి పెద్ద కొడుకుల వ్యవహరించి పెళ్లి చేసుకున్న ప్రతి ఒక్క ఇంటికి ఒక లక్షా 116 రూపాయలన అందజేస్తున్న సందర్భంగా ఇట్లాంటి ముఖ్యమంత్రి మనకు దొరకటం అదృష్టంగా భావిస్తున్నాను ఆయన అన్నారు అదేవిధంగా కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శం అని ఆయన కేతాభించారు ఈ కార్యక్రమం లో 2,803,248 రు.విలువ చేసే 28 కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను స్థానిక ప్రజా ప్రతినిదులు మరియు నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు,రైతు బంధు జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, ఎంపీపీ



దారా మల్లికార్జున్ రావు, ఎంపీటీసీ అజెయ్,శ్రీను, సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, మడివి దుర్గ,రూప సింగ్, కోయ్యల అచ్యుత్ రావు,కో ఆప్షన్ సభ్యులు బుడే, ఉప సర్పంచ్ గారపాటి సూర్యనారాయణ,దారా యుగంధర్,మన్నెం అప్పారావు,ఆకుల కృష్ణారావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, రావూరి వీరయ్య,సొడెం గంగరాజు, పానుగంటి చిట్టి బాబు, తిరువీధుల జేమ్స్,అబ్దుల్ జిన్నా,ఉయ్యాల లక్ష్మి నారాయణ, గజుబోయిన యేసు, బలుసు గోపి,భూక్యా రాజు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ఆర్యవైశ్య , వాసవి క్లబ్, భద్రాచలం వారి సంయుక్త ఆధ్వర్యంలో

# అమరజీవి పొట్టి శ్రీరాములు 122 వ జయంతి

**భద్రాచలం, మార్చి 16 (మనం న్యూస్ ) :** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలవూలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు. ఆంధ్రులకు ప్రాత:. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతులు, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు. మరియు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పొట్టి శ్రీరాములు గారి జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహాసభ కోశాధికారి చింతల వినోద్ కుమార్, మహాసభ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జి ఉడతా నగేష్ కుమార్,వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి రేపాక శ్రీనివాస్,నాళ్ళ సాయి చంద్,




శ్రీరాం సునీల్, కొప్పురావూరి వెంకట పుల్లారావు,కొదుమూరి బాబీ,ప్రాత్రికేయ మిత్రులు, రమణారెడ్డి,తోకల నాగేశ్వరరావు,మొగబాపు ఆనంద్, జ్ఞానేంద్ర, దిలీప్, అల్లాడి పాల్ రాజ్ మరియు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు

# సీసీ రోడ్ల శంకుస్థాపన ఎంపీపీ బెల్లం ఉమా

**ఖమ్మం రూరల్, మార్చి 16 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలం లోని పోలేపల్లి గ్రామంలోని ఎంపీపీ బెల్లం ఉమా సీసీ రోడ్లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు అన్నారు. . ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు టీఆర్ఎస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.కార్యక్రమంలో పోలేపల్లి సర్పంచ్ నాగరత్నం ,జడ్పీటీసీ వరప్రసాద్ ,సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి ,ఎంపీటీసీ కొండం కళమ్మ ,ఉప సర్పంచ్ గార్ల శేఖర్ ,కన్వీనర్ అక్కినపల్లి వెంకన్న ,మద్దలపల్లి మార్కెట్ డైరెక్టర్ ర్ బి అలీ ,గ్రామ శాఖ అధ్యక్షులు మరికంటి వెంకటేశ్వర్లు




,కొప్పుల ఆంజనేయులు ,విజయ్ ,శ్రీను , ఉప్పలయ్య ,ముత్యం కృష్ణారావు ,ప్రసాద్ ,బోల్లికొండ రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# సరోజిని వృద్ధాశ్రమానికి తహశీల్దార్ వాషింగ్ మిషన్ వితరణ

**భద్రాచలం, మార్చి16 (మనం న్యూస్) :**
భద్రాచలం తహశీల్దార్ సల్లా శ్రీనివాస్ యాదవ్ మాతృమూర్తి సోమమ్మ జ్ఞాపకార్థం గురువారం నాడు భద్రాచలం పట్టణంలోని సరోజిని వృద్ధాశ్రమంలో వాషింగ్ మిషన్ వితరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన మాతృమూర్తి జ్ఞాపకార్థం ఒక మంచి పని చేయటం చాలా సంతోషాన్ని కలిగించిందని, వృద్ధులకు సేవ చేస్తున్న సరోజినీ వృద్ధాశ్రమం నిర్వాహకులను అవినించారు అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహారావు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## దమ్మపేటలో ఉన్న సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన బీసీ నాయకులు

**దమ్మపేట, మార్చి 16 (మనం న్యూస్) :** దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో పలు సమస్యలపై మాజీ ఉప సర్పంచ్ సొసైటీ డైరెక్టర్ చిన్న శెట్టి సత్యనారాయణ పానుగంటి చిట్టిబాబు శ్రీరాముల సత్యనారాయణ ఆధ్వర్యంలో దమ్మపేటలోని పలు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావుకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా రవాణా రైతు వారి సమస్యలపై ఈ వినతి పత్రాన్ని అందజేసినట్లు వారు తెలియజేశారు అలాగే మందలపల్లి క్రాస్ రోడ్డు నుండి స్థానిక జయలక్ష్మి టాకీస్ సెంటర్ వరకు సెంట్రల్ లైటింగ్ మంజూరు చేయాలని అలాగే కాలేజీ లేక విద్యార్థులు సుదీర్ ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసించాల్సి వస్తుందని తక్షణమే జూనియర్ కాలేజీ మంజూరు చేయాలని జూనియర్ కాలేజీ మంజూరు చేయాలని అలాగే దమ్మపేట గ్రామం నుండి సత్తుపల్లికి అశ్వారావుపేటకు బస్సు సౌకర్యం కల్పించాలని అలాగే దుర్గమ్మ గట్టుమీద ఉన్న శివాలయానికి రోడ్డు మంజూరు చేసి శివాలయ అభివృద్ధికి తోడ్పాటు అందజేయాలని వారు తెలియజేశారు అలాగే కోర్టును కూడా త్వరగా మంజూరు అయ్యేలా చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులను రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి తీసుకొని వెళ్లి తప్పనిసరిగా దమ్మపేట గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సినీ శెట్టి సత్యనారాయణ పానుగంటి చిట్టిబాబు శ్రీరాముల సత్యనారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు



## గర్భిణీలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలి

**ములకలపల్లి, మార్చి 16 (మనం న్యూస్) :** ఐసీడీస్ ములకలపల్లి సెక్టార్ పరిధిలో ఘనంగా సెలెబ్రేషన్స్ నిర్వహించారు. మండల కేంద్రంలోని గుడ్ షెఫర్డ్ సంస్థ ఆవరణలోని మీటింగ్ హాల్లో సూపర్వైజర్ సామ్రాజ్యం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 15 మంది గర్భిణీ లకు సీమంతం వేడుకలు, ముగ్గురు పిల్లలకు పుట్టినరోజు వేడుకలతో పాటు ఒకరికి అన్నప్రాసన వేడుక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న 15 మంది గర్భవతులకు చీరె, జాకెట్, పూలు, పండ్లతో పాటు గాజులను బహుకరించారు. కడుపులో బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. గర్భిణిలు వారి గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో అందించబడే పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ శనగపాటి మొహారా మణి, గుడ్ షఫర్డ్ సిస్టర్ నిర్మల, ఏఎన్ఎం విజయలక్ష్మి తో పాటు సెక్టార్ పరిధిలోని అగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కంటి వెలుగు శిబిరం ప్రారంభించిన ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

**తల్లాడ, మార్చి 16 (మనం న్యూస్):** తల్లాడ మండలం తెలగవరం గ్రామపంచాయతీ నందు ఆ గ్రామ సర్పంచ్ శ్రీ తెళ్ళూరి కృష్ణయ్య మరియు మాజీ సర్పంచ్ ప్రస్తుత, గ్రామాభివృద్ధి చైర్మన్ మువ్వా మురళీధర్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కంటి వెలుగు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని బృహత్తర కార్యక్రమం కంటి వెలుగనీ మన రాష్ట్రంలో ప్రతిష్టాత్మమైన ఈ కంటి వెలుగు ప్రాజెక్టుని చేపట్టిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేస్తున్నానని, అంతేకాకుండా ఆయన ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమం ప్రజా ప్రయోజకాలేనని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తెళ్ళూరి కృష్ణయ్య,,గ్రామాభివృద్ధి చైర్మన్ మువ్వా మురళీధర్ రావు,ఎంపీడీవో రవీంద్రారెడ్డి ప్రభుత్వ వైద్యాధికారి రత్న మనోహర్,ఆత్మా డైరెక్టర్ కేతినేని చలపతి , పంచాయితీ కార్యదర్శి పడాల నరేంద్ర ,వైద్య సిబ్బంది మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అర్హులు అందరికీ న్యాయం చేస్తాం

## – సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య



**కల్లూరు, మార్చి 16 ( మనం న్యూస్):**
సంవత్సరాలు తరబడి ఎన్నో సమస్యలతో సతమతమవుతూ సరైన ధ్రువపత్రాలు లేక హక్కులు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలను తీర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం జీవో 58, 59 తీసుకొచ్చి ప్రభుత్వ స్థలాల్లో ఏళ్ల తరబడి నివాసముటున్న వారికి 120 గజాల లోపు భూమిని క్రమబద్ధీకరణ చేయడం గర్వించదగ్గ విషయమని గురువారం ఆర్డీవో కార్యాలయంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జీవో 58, 59 తో అనేకమంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందడంతో వారికి ఇక్కట్లు తొలగిపోయాయని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు.120 గజాల లోపు భూమిని నిరుపేదలు జీవో 58 ద్వారా హక్కులు పొందవచ్చునని అన్నారు. రుణాలు కూడా పొందవచ్చునన్నారు. అనేక ఏళ్లుగా ఇబ్బందులను మేమంతా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. పరిమితి తేదీ గతంలో 2014 వరకు ఉండగా, దానిని 2020 కి పెంచి ఊరటనిచ్చిందని అన్నారు. 120 గజాలకు మించి ప్రభుత్వం నిర్ణయించిన వారికి జీవో 59 ప్రకారం దరఖాస్తులు చేసుకొనే వారందరికీ వర్తిస్తుందని అన్నారు. భూమి క్రమబద్ధీకరణకు జీవో 58 కింద 452, 59కింద 1361 మంది దరఖాస్తులు చేసుకోగా ఇప్పటి వరకు డబ్బులు చెల్లించారన్నారు. మండలంలో గత కొద్ది రోజులుగా డబల్ బెడ్ రూమ్ సమస్య వివాదంగా మారుతున్న విషయంపై స్పందించి కొందరి స్వార్థంకోసం నిరుపేదలను రెచ్చగొట్టి ఉసి గొల్పుతున్నారన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా లాటరీ పద్ధతిలోనే పారదర్శకంగా డబుల్ బెడ్ రూం ఇళ్లను ఇస్తుందని చెప్పారు. ఇతర మండలాల అధికారులు వచ్చి విచారణ చేసి అసలైన నిరుపేద లబ్ధిదారులను గుర్తించారన్నారు. నిజమైన అర్హులై ఉండి లాటరీ పద్ధతిలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు రానివారికి మండలంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం అందించాలని అధికారులను కోరారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అంతేగాని ప్రభుత్వం నిర్మించిన ఇళ్లపై మా జోక్యం లేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తే చట్టం తన పని తన చేసుకుంటూ పోతుందని అన్నారు. రాజకీయ విలువలు లేని వారు తప్పుడు పద్ధతులలో ఆందోళనలు చేస్తున్నారని, వారంతా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అందోళన చేస్తున్న వారిలో ఇళ్లు పొందలేని వారికి న్యాయబద్ధంగా ప్రత్యేక చొరవ తీసుకొని రూ.3లక్షల పథకంలో స్పెషల్ కోటాలో ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, కల్లూరు ఏసీపీ రామాంజనేయులు, సీఐ కరుణాకర్ , ఎస్సై రఘు, ఎంపీపీ బీరవల్లి రఘు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు , ఎమ్మార్వో బాబ్జి ప్రసాద్, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ వ్యాపారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం సంతోషంగా ఉంది

## – ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు – పేద ప్రజల కోసం అహర్నిశలు శ్రమించుటమే నా లక్ష్యం



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 16 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం మున్సిపల్ కూరగాయల వ్యాపారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని కొత్తగూడెం ఎమ్మెల్యే వర్మ వెంకటేశ్వరరావు సంతోషం వ్యక్తం చేశారు. గురువారం కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులకు భవన సముదాయాన్ని నిర్మించేందుకు శంకుస్థాపన చేసిన అనంతరం వనమా మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతోనే కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తున్నానని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 33 వ వార్డులో సుమారు 1 కోటి రూపాయలతో కొత్తగూడెం మున్సిపల్ కూరగాయల మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా రైతు బజార్ వ్యాపారస్తులకు ఇచ్చిన మాట నిలుపుకోవడం సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకా రంతో కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్నానని, ఎవరేమనుకున్నా కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజక వర్గంగా రాష్ట్రంలో నిలపడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే వనమా పేర్కొన్నా రు. ఈ యొక్క కార్యక్రమంలో వనమా రాఘవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, గణేష్ టెంపుల్ చైర్మన్ శంకర్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్ పాషా, కౌన్సిలర్లు రావి మమత, బాలిశెట్టి సత్యభామ, కోలాపూర్ ధర్మరాజు, అంబుల వేణు, రుకుమెంధర్ బండారి, నాయకులు కాసుల వెంకట్, ఎంఎ రజాక్, రావి రాంబాబు, మసూద్,ఈసుబ్, కో ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, దుర్గ, కొండా స్వామీ, శ్రీను, వటికొండ రాజారావు, సాంబ శివ రావు,బాబు, కుమార్,రజాక్, అక్రమ్,చందర్, పెంటి వెంకటే శ్వర్లు, నరసింహారావు, సుందరమ్మ, మరియు మున్సిపల్ డిఇ, ఎఇ లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ మార్కెట్ వ్యాపారస్తులు, రైతు బజార్ వ్యాపారస్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్క బ్రతికించుకుంటాము

## – పాకాలదుర్గాప్రసాద్

**భద్రాచలం, మార్చి 16 (మనం న్యూస్) :** గ్రీన్ భద్రాద్రి వారి ఆద్వర్యంలో మొక్కలకు ఐరన్ ట్రీ గారడ్స్ అమర్చే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గ్రీన్ భద్రాద్రి వారు గత పదకొండు సంవత్సరాలగా మొక్కలు నాటటమే కాదు వాటి సంరక్షణ కూడా భాధ్యతగా తీసుకుని ఈరోజు మొక్కలు నాటే ప్రదేశం ఎక్కడ ఉందా అనే వెళుకునే పరిస్థితి రావటం హర్షించతగ్గ విషయం అని ఆయన పేర్కొన్నారు.మొక్కల సంరక్షణలో భాగంగానే గురువారంనాడు నాటిన మొక్కలకు ఐరన్ ట్రీ గారడ్స్ అమర్చం అందులో నేను భాగస్వామి ని అవటం చాలా ఆనందంగా ఉందని , ఇటువంటి మంచి కార్యక్రమాలకు మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేసారు. ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జున రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం గ్రీన్ భద్రాద్రి కార్యక్రమాలకు ఇతోదికంగా సహకరించిన సభ్యులందరికి ధన్యవాదాలు తెలియజేస్తూ , ఈసంవత్సం ఆర్థికంగా సహాకరించిన ప్రతి థాత పేరు పై ఐరన్ ట్రీ గారడ్స్ అమర్చటం జరిగిందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జున రావు, కోశాధికారి శ్రీరంగం సంపత్ , గౌరవాధ్యక్షులు భోణాల నాగ సూర్య



నారాయణ, బోగాల శ్రీనివాస రెడ్డి, బెల్లంకొండ రాంబాబు, గాదె మాధవ రెడ్డి, ఉమా శంకర్ నాయుడు, తంగేటి కృష్ణ, బెజవాడ జ్యువెలరీ షాపు చిట్టి, పోతుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ అభియాన్‌లో భట్టితో మద్ది వీరారెడ్డి



**ఖమ్మం రూరల్, మార్చి 16 (మనం న్యూస్) :** సీఎల్పీ నేత శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామంలో ప్రారంభిస్తున్న హాత్ సే హాత్ అభియాన్ కార్యక్రమానికి వెళ్తున్న భట్టి విక్రమార్క కలిసిన గోళ్లపాడు మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి ముఖాముఖి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తున్న ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజల ఆశ భావం వ్యక్తం చేస్తున్నారని వచ్చే ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎన్ని పథకాలు ప్రజల్లోకి అంతాయని ఆశ భావన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు దొందు దొందే అని వ్యాఖ్యానించారు. మొక్కా శేఖర్ గౌడ్ ,భోజడ్ల సతీష్ ,కొప్పుల వెంకటేశ్వర్లు ,చంద్రగిరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని జలాల పంపిణీ నూతన పంప్ హౌస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే వనమా



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 16 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం పట్టణానికి కిన్నెరసాని జలాలను పంపిణీ చేసే నూతన పంప్ హౌస్ ను కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొత్తగూడెం పట్టణానికి కిన్నెరసాని జలాల తరలింపులోని జరుగుతున్న అవరోధాలను అడిగి తెలుసుకొని, వెంటనే సమస్యను పరిష్కరించి, పట్టణ ప్రజలకు కిన్నెరసాని జలాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా అందించాలని అధికారులను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశించారు.త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని, రాబోయే కాలంలో, కిన్నెరసాని జలాల పంపిణీలో ఎలాంటి ఆటంకాలు ఎదురు కావని ఎమ్మెల్యే వనమా ప్రజానీకానికి హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వనమా వెంట మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘు, లక్ష్మీదేవి పల్లి ఎంపీపీ బాదావత్ సోనా, కౌన్సిలర్లు కోలాపూరి ధర్మరాజు, సర్పంచ్ ఓమ్ జి, మున్సిపల్ టిపిఓ బడుగు ప్రభాకర్, మున్సిపల్ ఏఈ సాహితి, బిఆర్ఎస్ నాయకులు కొండ స్వామి, పోస్ట్ ఆఫీస్ వాసు, పూర్ణ, రామకోటి, సురేష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కల్లూరు యూనిట్ టియన్‌జీఓ క్యాలెండర్ ఆవిష్కరణ



**కల్లూరు, మార్చి 16 (మనం న్యూస్):** మండలంలో కల్లూరు యూనిట్ టీఎన్జీవో క్యాలెండర్ ను సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గురువారం ఆర్డిఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ ఆదేశాల మేరకు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చే ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షులు వజురుద్దీన్, యూనిట్ కార్యదర్శి పి ఎస్ పాల్, పుల్యా, నరేష్, స్టాలిన్ , షేక్ అన్వర్, బి కవిత , వివిధ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణం సురక్షితం

## –మధిర డిపో మేనేజర్ దేవదానం



**వైరా టౌన్, మార్చి 16 (మనం న్యూస్) :**
సురక్షిత ప్రయాణానికి ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి గమ్యం చేరుకోవాలని మధిర డిపో మేనేజర్ దేవదానం అన్నారు.గురువారం వైరా బస్టాండులో జరిగిన ప్రజల వద్దకు ఆర్టీసి కార్యక్రమంలో పాల్గొన్న దేవదానం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా ఆర్టీసిని ప్రజల ముందుకు తీసుకొస్తుందని 1 నుండి 10వ తరగతి చదివే 18 సవంత్సరాల బాలికలకు,1 నుండి 7వ తరగతి చదివే 12 సవంత్సరాలలోపు బాలురకు ఉచితంగా,వికలాంగులకు 50% రాయితీతో బస్ పాస్ లు అందిస్తున్నామని చెప్పారు.వివాహ శుభకార్యాలకు బస్సులు బుక్ చేసుకున్న వారికీ 10% రాయితీని జూన్ 30 వరకు కల్పిస్తున్నామన్నారు. సుశిక్షతులైన డ్రైవర్లచే నడపబడుతున్న ఆర్టీసి లో ప్రయాణం అమ్మ వడిలో ఉన్నట్లు ఉంటుందన్నారు.కావునా ప్రతి ఒక్కరు ప్రైవేటు వాహనాలలో ప్రయానించకుండ కేవలం ఆర్టీసి బస్సులలో మాత్రమే ప్రయాణించి ఆర్టీసిని ఆదరించాలని ఈ సందర్భంగా తెలియజేసారు.ఈ కార్యక్రమం లో వైరా స్టేషన్ మేనేజర్ ఎ.వి.ఎల్. జిఆర్ రెడ్డి, ఏడీసీ హనుమంతరావు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# రేగా క్రికెట్ టోర్నమెంట్ విజేత ఆళ్లపల్లి

## – యువత ఉన్నత శిఖరాలకు చేరాలనే లక్ష్యంతో ముందుకు సాగాలి
## – క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం – ఎమ్మెల్యే రేగ



**ఆళ్లపల్లి, మార్చి 16 (మనం న్యూస్) :** మండల కేంద్రంలో రేగ యువసేన ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న నాలుగు మండలాల స్థాయి రేగా క్రికెట్ టోర్నమెంట్ హోరాహోరీ పోటీలు నడుమ గురువారం రోజున ముగిశాయి, ఈ టోర్నమెంట్లో ఆళ్లపల్లి విజేతగా నిలువగా బోడైకుంట రెండో విజేతగా నిలిచాయి, ఈ మెగా టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా పినపాక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు రేగ కాంతారావు విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు, క్రీడాకారులకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని, గ్రామీణ ప్రాంత యువతలోని దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని క్రీడల వలన యువత మధ్య స్నేహభావాలను పెంపొందించడామే కాకుండా యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా యువత మానసిక, శరీరక ధృఢత్వానికి ఉల్లాసానికి అనరోగ్య సమస్యలు దరిచేరకుండ క్రీడలు దోహదపడతాయన్నారు, పల్లెల్లోని యువత జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలనే లక్ష్యంతో ముందుకు సాగాలనీ తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువుకు ఊరుకు పేరు తెచ్చే విధంగా యువత ముందుకు సాగాలని అన్నారు, యువత ఉన్నత స్థాయికి చేరడానికి, ఉన్నత చదువులకి బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ రతీష్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి రాంబాబు, కోపరేటివ్ చైర్మన్ గొగ్గల రామయ్య, సర్పంచులు గొగ్గల ప్రేమకల, కొమరం నరసింహారావు, పాయం వెంకటనారాయణ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్కె బాబా, బిఆర్ఎస్ నాయకులు గౌరబోయిన సుబ్బారావు, ఆదాం, హరీప్, క్రీడాకారులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీ తానే మొదలు పెట్టా – తానే పూర్తి చేస్తా

**– కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**
**– సిఎంతో ప్రత్యేకంగా చర్చించిన మీదట త్వరలో జీవో**
**– అర్హులందరికీ క్రమబద్ధీకరణ పట్టాలు పంపిణీ**



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 16 (మనం ప్రతినిధి) :** తాను ఎమ్మెల్యే కాకముందు కొత్తగూడెం ప్రజానీకం స్థానికంగా ఇండ్లు కట్టుకున్నారే తప్ప, తమ ఇళ్లపై ఎలాంటి హక్కులు లేవని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం కొత్తగూడెంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తనకు ఎమ్మెల్యే అయిన తర్వాత కొత్తగూడెం పట్టణంలోని ప్రజానీకం బాధలు తెలుసుకొని, వారికి తమ ఇండ్లపై సర్వహక్కులు కల్పించాలని ఆ ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉందని ఎమ్మెల్యే వనమా తెలిపారు. ఇప్పటికి సుమారు 8 వేల క్రమబద్ధీకరణ పట్టాలను పంపిణీ చేసినట్లు, ఇంకా మిగిలిపోయిన ప్రజానీకం అందరికీ పట్టాలు పంపిణీ చేస్తానని ఎమ్మెల్యే వనమా తెలిపారు. కొత్తగూడెం ఇండ్ల క్రమబద్ధీకరణ పట్టాలను ప్రారంభించింది తానేనని, పూర్తి చేసేది కూడా తానేనని ఎమ్మెల్యే వనమా తెలిపారు.కొత్తగూడెం క్రమబద్ధీకరణ పట్టాల దరఖాస్తు గడువు ప్రభుత్వం 2022 వరకు పొడిగించింది. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీర్మానించడం జరిగిందని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. ఇప్పటివరకు ఇండ్ల క్రమబద్ధీకరణ పట్టాల గడువును నాలుగు పర్యాయాలు పొడిగించడం జరిగిందని, ఇప్పటివరకు 2014 సంవత్సరం నాటికి క్రమబద్ధీకరణ పట్టాలు కట్ ఆఫ్ డేట్ గా ఉందని 2014 సంవత్సరం నుండి ఇల్లు కట్టుకొని ఇంటి నెంబర్లు ఉన్నవారికి క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. 2014 సంవత్సరం అనంతరం ఇల్లు కట్టుకొని జీవనం సాగిస్తున్న వారి సంఖ్య చాలా అధికంగా ఉందని కానీ వారికి ఇళ్ల క్రమబద్ధీకరణ పట్టాలు నోచుకోలేదని ఎమ్మెల్యే తెలిపారు. కొత్తగూడెం పట్టణ ప్రజలు ఈ రకంగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో తన వద్దకు వచ్చి, కొత్తగూడెంలో ఇల్లు కట్టుకొని ఇక్కడే జీవిస్తున్నామని తమకు తమ ఇళ్లపై హక్కులు కల్పించాలని వినతులు సమర్పించడంతో, ఇక్కడ ప్రజలు అనుభవిస్తున్న కష్టాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కెసిఆర్ తో ప్రత్యేకంగా చర్చించి కొత్తగా ఇల్లు కట్టుకునే వారికి కూడా క్రమబద్ధీకరణ పట్టాలు అందజేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని వనమా తెలిపారు. అతి త్వరలో కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయం నుండి జీవో వస్తుందని, జీవో వచ్చిన అనంతరం కొత్త దరఖాస్తులను స్వీకరించి, సర్వే టీంలను ఏర్పాటు చేసి, దరఖాస్తులను పూర్తిగా పరిశీలించిన అనంతరం పట్టాలను పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే వనమా తెలిపారు. ఈ కార్యక్రమం కొత్తగూడెం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ దామోదర్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు ఎంఏ రజాక్, కాసుల వెంకట్ కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.లో కొత్తగూడెం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ దామోదర్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు ఎంఏ రజాక్, కాసుల వెంకట్ కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రాయల నాగేశ్వరరావు మృతి కమ్యూనిస్టు వామ పక్ష ఉద్యమానికి తీరని లోటు

**తిరుమలాయపాలెం, మార్చి 16 (మనం న్యూస్) :** తాను నమ్మిన సిద్ధాంతం కొరకు తుది శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన రాయల నాగేశ్వరావు మృతి కమ్యూనిస్టు వామపక్ష ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పేర్కొన్నారు గురువారం రాయల నాగేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శించి రాయల నాగేశ్వరావు చిత్రపటానికి పూలవమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ రాయలేశ్వరావు నాలుగు సార్లు గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఒకసారి ఎంపీటీసీగా పనిచేసిన రాయల నాగేశ్వరరావు పిండిప్రోలు గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిండి ప్రోలు ఉప సర్పంచ్ నామ ప్రసాద్ మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి



తిరుమలాయపాలెం సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు సిపిఎం మండల నాయకులు వేకినాటి వెంకటరావు పద్మనాభల సుధాకర్ పప్పుల ప్రసాద్ దొండేటి నిర్మల్ రావు రామనబోయిన రవి తదితరులు పాల్గొన్నారు

# చిరస్మరణీయడు అమరజీవి పొట్టి శ్రీరాములు

## – లయన్స్ క్లబ్



**వైరా టౌన్, మార్చి 16 (మనం న్యూస్) :** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ సె0టర్ లో రామాలయం పక్కన ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి లయన్స్ సభ్యులు ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆన0తర0 చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువతకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శప్రాయుడని,ఆయన ని స్ఫూర్తిగా తీసుకొని యువత అ రంగాల్లో రాణించాలని అన్నారు. పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు అనిఅన్నారు .. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలర్పించిన ఉన్నతమైన వ్యక్తిని అన్నారు . భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహాపురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు.జయంతి వేడుకలొ లయన్స్ క్లబ్ అధ్యక్షులు చి0తోజు నాగేశ్వరరావు. కోదండ రామాలయం చైర్మెన్ మిట్టపల్లి సత్యం బాబు. ఆర్యవైశ్య మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రాయల అన్నపూర్ణ,గజ్జలమణి,రాయల విజయలక్ష్మి,ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాద్ రావు,వనమా వెంకటేష్ ,గజ్జల కృష్ణమూర్తి,య0డ్రపుడి శంకర్రావు,తెల్లాకుల సందీప్ కిషోర్ ,తదితరులు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# రూరల్‌లో తమ్మినేని విస్తృత పర్యటన....

## – పలువురికి పరామర్శ, నివాళి



**ఖమ్మం రూరల్, మార్చి 16 (మనం న్యూస్) :** సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటి ంచారు. ఈ సందర్భంగా ఇటీవల అనారోగ్యానికి గురైన పలువురు కమ్యూనిస్టు కార్యకర్తలను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఇటీవల మృతి చెందిన పలువురు కమ్యూనిస్టు కార్యకర్తల చిత్రపటాలకు నివాళులర్పించి వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. మండలంలోని బారుగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీటీసీ బొడ్డు చిన్న లక్ష్మయ్య సంతాప సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య సిపిఎం పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు.కాచిరాజు గూడెంలో ఇటీవల మృతి చెందిన మహంకాళి పుల్లమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనారోగ్యానికి గురైన మాజీ సర్పంచ్ అద్దంకి తిరుపతమ్మ,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పొన్నం మురళిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.రేగుల తండాలో విద్యుత్ షాక్ తో ఇటీవల మృతి చెందిన ధరావత్ కృష్ణ చిత్రపటానికి పూలమాలాలు వేసి నివాళులర్పించారు. అనంతరం తల్లంపాడులో మృతి చెందిన వల్లెపు యశోద మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్,ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్,నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,పెరుమళ్ళపల్లి మోహన్ రావు,అద్దంకి తిరుమలయ్య,పొన్నం వెంకటరమణ,బత్తినేని వెంకటేశ్వరరావు, యామిని ఉపేందర్, వట్టి కోట నరేష్,తాటి వెంకటేశ్వర్లు,వల్లూరి సీతారామి రెడ్డి,పల్లె శ్రీనివాసరావు,జి.నాగయ్య,దండ్యాల వెంకటేశ్వర్లు,ధనియకుల రామయ్య,బండి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మెకానిక్‌కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



**సత్తుపల్లి, మార్చి 16 (మనం న్యూస్) :** రాష్ట్ర రవాణా శాఖా మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును సత్తుపల్లి పట్టణానికి చెందిన సీనియర్ మెకానిక్ గువ్వల కృష్ణారెడ్డికి ఖమ్మం కార్పోరేషన్ టూ వీలర్ మెకానిక్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు . మెకానిక్ గువ్వల కృష్ణారెడ్డి అనారోగ్యంతో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని యూనియన్ అధ్యక్షులు వంగాల కొండలరావు , మంత్రి పువ్వాడ అజయకుమార్ దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫా రసు చేశారు . మంత్రి సిఫారసు మేరకు మంజూరైన రూ .60 వేల చెక్కును మెకానిక్ కృష్ణారెడ్డికి పంపిణీ చేశారు . ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కొండలరావు మాట్లాడుతూ యూనియన్లో సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్క మెకానిక్ సోదరునికి యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు . కష్ట సమయంలో యూనియన్ తరుపున ఆర్థిక సహాయం అందిస్తు న్నట్లు తెలిపారు . మంత్రి అజయ్ కుమార్ సహకారంతో మెకానిక్ ల సమస్యల పరిష్కారానికి యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో యూనియన్ సహాయ కార్యదర్శి అన్వర్ , నరేందర్ తదీతరులు పాల్గొన్నారు.

# పెండింగ్ రాష్ట్ర హైవేస్ సంగతేమిటి ?

## – కేంద్రాన్ని ప్రశ్నించిన ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం, మార్చి 16 (మనం బ్యూరో) :** రాష్ట్ర రహదారులు, రాష్ట్ర హైవేస్, జాతీయ రహదారుల పురోగతి, పెండింగ్ ప్రాజెక్టుల గురించి బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత మూడేళ్ల కాలంలో దేశ వ్యాప్తంగా ఎన్ని స్టేట్ హైవేస్ ను జాతీయ రహదారులుగా అభివృద్ధి పర్చారు? ఇంకా ఎక్కడెక్కడ ఎన్ని పెండింగ్ ప్రాజెక్టులు ఉన్నాయో తెలియజేయాలని కేంద్రాన్ని కోరారు. రాష్ట్రాల వారీగా ఎన్ని స్టేట్ హైవేస్ ను జాతీయ రహదారులుగా మార్చడానికి కేంద్రం వద్ద ఉన్న ప్రతిపాదనలు ఏమిటో వివరించాలన్నారు. అయితే పెండింగ్లో ఉండడానికి గల కారాణాలు, వాటిని సకాలంలో పూర్తి చేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటో తెలియజేయాలని నామ ప్రశ్నించారు. కేంద్ర జాతీయ రహదారులు, రవాణా శాఖా మంత్రి నితిన్ గడ్కరీ సమాధానం ఇస్తూ కేంద్ర పాలిత ప్రాంతాలతో పాటు నోటిఫై చేయబడిన రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చేందుకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రతిపాదనలు స్వీకరిస్తూనే ఉన్నామని, ఇది నిరంతర ప్రక్రియ అన్నారు.కనెక్టివిటీ అవసరాలు, నిధుల లభ్యత, ట్రాఫిక్ ఆధారంగా స్టేట్



హైవేస్ ను, రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చడం జరుగుతుందని వివరించారు. గత మూడేళ్లలో దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు 2019 – 20లో 495 కిలో మీటర్లు, 2020–21లో 5,381,2021–22లో 2,968 కిలో మీటర్లు, 2022–23లో 3,811 కిలో మీటర్ల మేర రాష్ట్ర హైవేస్, రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అభివృద్ధి చేయడం జరిగిందని నితిన్ గడ్కరీ తెలిపారు.

# అదానీ అంశంపై చర్చకు బీఆర్ఎస్ పట్టు

- **అదానీ అంశంపై జేపీసీకి బీఆర్ఎస్ డిమాండ్**
- **లోక్ సభలో నామ వాయిదా తీర్మానం**
- **కొనసాగిన వాయిదాల పర్వం**
- **పార్లమెంట్ బయట బీఆర్ఎస్, విపక్ష ఎంపీల ధర్నా**
- **చర్చ జరిపి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి**
- **ఎంపీ నామ నాగేశ్వరరావు డిమాండ్**

**ఖమ్మం, మార్చి 16 (మనం బ్యూరో) :** నాలుగో రోజు కూడా అదానీ వ్యవహారం పార్లమెంట్ ఉభయ సభలను కుదిపేసింది. అధికార, ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో పార్లమెంట్ హోరెత్తింది. బీఆర్ఎస్ , ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులతో చేసిన ఆందోళన నేపథ్యంలో ఉభయ సభల్లో కార్యకలాపాలు స్తంభించిపోవడంతో లోక్ సభ, రాజ్యసభ పలుమార్లు వాయిదా పడి, తిరిగి శుక్రవారానికి వాయిదా పడ్డాయి. అదానీ – హిండెన్ బర్గ్ అంశంపై పార్లమెంట్ లో చర్చించడం తో పాటు జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేయాలని కోరుతూ లోక్ సభలో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు వాయిదా తీర్మానం ఇచ్చారు. ఈ అంశంపై చర్చకు బీఆర్ఎస్ , విపక్ష ఎంపీలు పట్టుబట్టారు.స్పీకర్ వెల్ లోకి దూసుకెళ్లి నినాదాలతో హోరెత్తించారు.సభ వాయిదా అనంతరం పార్లమెంట్ బయటకు వెళ్లి పెద్దఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అదానీ అంశంపై జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో భావ స్వేచ్ఛ లేకుండా పోయిందని,ఎంతో ప్రజా ప్రాముఖ్యం ఉన్న అదానీ, జే పీసీ అంశాలపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చించి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.అదానీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. నాలుగు రోజులుగా పార్లమెంట్ స్తంభిస్తున్నా, వందలాది మంది ఎంపిలు రోడ్ల మీద కు వచ్చి ఆందోళన చేస్తున్నా ప్రధాని మోడీకి పట్టకపోవడం దారుణమన్నారు. అదానీ– హిండెన్ బర్గ్ అంశంపై ఎందుకు చర్చకు అంగీకరించడం లేదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా మోడీ దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చర్చకు అనుమతించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నామ కోరారు.ఈ విషయంలో కేంద్రం దిగి వచ్చేంత వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని నామ స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలను ప్రతిపక్ష పార్టీల నేతలపైకి పంపి దుర్వినియోగం చేయడాన్ని నామ గర్హించారు.



# డిస్పెంసరిని ఆకస్మిక తనిఖీ చేసిన జి.ఎం. జక్కం రమేశ్

**కొత్తగూడెం సింగరేణి, మార్చి 16 (మనం న్యూస్) :**
కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ డిస్పెంసరి ని గురువారం రోజు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ రమేశ్ ఆకస్మిక తనిఖీ చేసినారు. జి.ఎం. మాట్లాడుతూ డిస్పెంసరి లో పని చేసే వారు ఓ.పి. లు పాటించాలని అన్నారు.డిస్పెంసరి ని పరిశుభ్రము గా ఉంచాలని, అలాగే లాబ్ లో ఉన్న పరికరాలను పరిశీలించి, క్రొత్త పరికరాలు అందుబాటలో ఉంచాలని, రుద్రంపూర్ కార్మికులకు ఎల్ల వేళల డిస్పెంసరి అందుబాటలో ఉండాలని, మరియు డిస్పెంసరి అంతా క్రొత్తగా రేనేవేట్ చేయాలని, పెయింటింగ్ వేయించాలని సంభదిత అధికారులను ఆదేశించినారు. ఈ సందర్భముగా కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్ కార్మికుల సమస్యలను జి.ఎం. గారి దృష్టికి తీసుకొని వచ్చారు. డిస్పెంసరి లో 3 షిఫ్ట్ లలో సిబ్బంధి ఉండే విధముగా ఏర్పాటు ఛాయాలని, ఫిజియో థెరఫీ విభాగము ఏర్పాటు కు జి.ఎం.ను కోరినారు.ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కంశ్కం రమేశ్, కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్



వైస్ ప్రెసిడెంట్ రజాక్, డాక్టర్ పరశురాం, ఏజిదఎం సివిల్ సూర్యనారాయణ, ఏజిపఎం పర్సనల్ సాంయెల్ సుధాకర్, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రమణ రెడ్డి, డిస్పెంసరి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కానుకల హుండీ లెక్కింపు

### – 104 రోజులకు గాను హుండీ నుండి పొందిన ఆదాయం రూపాయలు 5009898



**ఎర్రుపాలెం, మార్చి 16 (మనం న్యూస్):** శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవ స్థానం జమలాపురం నందు భక్తులు సమర్పించిన కానుకల హుండీలు కార్యనిం్వాహణ అధికారి జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో లెక్కించగా 104 రోజులకు గాను 5009898/రూపాయల ఆదాయం వచ్చినట్లు దేవదాయ శాఖ పరిశీలకులు ఆర్ మమత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి , ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ ,ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కే విజయ్ కుమారి, సిబ్బంది మరియు శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## జేవిఆర్ ఐటిఐ కళాశాల నందు అప్రెంటిస్,జాబ్ మేళా

**సత్తుపల్లి, మార్చి 16 (మనం న్యూస్) :** సత్తుపల్లి జేవియర్ ఐటిఐ కళాశాల ఆవరణంలో నేడు గురువారం ఉదయం 10 గంటల నుంచి ఐటిఐ పూర్తి చేసిన ఎలక్ట్రికల్ , పిట్టర్ , డీజిల్ మెకానిక్ ట్రేడుల్లో పాసైన అభ్యర్థులు అప్రెంటిస్, ఉద్యోగ అవకాశం కోసం అప్రెంటిస్ , జాబ్ మేళా నిర్వహించినట్లు జిల్లా కన్వీనర్ ఏ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ జాబ్ మేళా హైదరాబాద్ కు చెందిన యమ్ యన్ సి కంపెనీ హెచ్ ఆర్ లు పాల్గొంటారని, అని తెలిపారు, ఐటిఐ పాసైన విద్యార్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో హాజరవ్వాలని మరిన్ని వివరాల కోసం సంప్రదించవలసిన నెంబర్లు 9949293570,, 8309902950,9951065492, జేవిఆర్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## రుక్మిణమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి టౌన్, మార్చి 16 (మనం న్యూస్):** సత్తుపల్లి తాళ్లమడ గ్రామానికి చెందిన బొప్పన రుక్మిణమ్మ ఇటీవల మరణించగా వారి దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి , వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. వీరితోపాటు మందలపు ప్రభాకర్, మందలపు సుబ్బారావు, శాకముడి మధు, నున్న జగన్మోహన్ రావు, గాంధారి హరిబాబు తదితర గ్రామ నాయకులున్నరు.

## మీరాలికి నివాళులు అర్పించిన మండల బిఆర్ఎస్ కార్యదర్శి



**కారేపల్లి రూరల్, మార్చి 16 (మనం న్యూస్) :** మండల పరిధిలోని భాగ్యనగర్ తండాకు చెందిన వాంకుడోత్ మీరాలి గురువారం అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్ వీరాలి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మీరాలి కుటుంభ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రక్తంతో నామ ఫోటో పెయింటింగ్

**– వీరాభిమాని సాహసం**
**– ఢిల్లీ వెళ్లి, నామకు అందజేసిన వీరాభిమాని భార్గవ్**
**– భార్గవ్‌ను అభినందించిన ఎంపీ నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం, మార్చి 16 (మనం బ్యూరో) :** ఓ వీరాభిమాని తన రక్తంతో తన అభిమాన నాయకుడైన బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపి నామ నాగేశ్వరరావు ఫోటో పెయింటింగ్ ను తయారు చేయించి, నామకు అందజేసి, తన అభిమానాన్ని, ప్రేమను చాటుకుని, శభాష్ అనిపించుకున్నారు. ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన నామ సేవ సమితి సభ్యుడు మునిగంటి భార్గవ్ కు నామ నాగేశ్వరరావు అంటే ఎంతో అభిమానం, ప్రేమ. నామ ఏ పిలుపు ఇచ్చినా తాను సైతం అంటూ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయడం ఆయన నైజం. భార్గవ్ కు మొదటి నుంచి నామ నాగేశ్వరరావు అంటే ఎంతో అభిమానం. వల్లమానిన ప్రేమ. అయితే తన అభిమాన నాయకుడు నామ పుట్టిన రోజులు వేడుకలు సందర్భంగా వీరాభిమాని భార్గవ్ రొటీన్ కు భిన్నంగా ఆలోచించాడు. అందరిలా కాకుండా వెరైటీగా చేయాలని ఆలోచించి,తన రక్తం తీసి, ఒక ఆర్టిస్ట్ చేత నామ నాగేశ్వరరావు బొమ్మ వేయించారు. ఉన్న ఫలంగా నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్ తో కలసి ఢిల్లీ వెళ్ళి నామ నాగేశ్వరరావును కలిసి, పుట్టిన రోజు వేడుకలు కానుకగా ఆ పెయింటింగ్ను అందజేసి, తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నామ అభిమాని చర్యలకు ముగ్ధుడై, అభినందించారు. సహజత్వానికి భిన్నంగా ఆలోచించి, తన మీద ఉన్న ప్రేమతో భార్గవ్ ఇంతటి ధైర్యం చేశాడని నామ పేర్కొన్నారు. భార్గవ్ ఎంతో కాలంగా నామ సేవా సమితిలో క్రియా శీలకంగా పని చేస్తూ ఏ పిలుపు ఇచ్చినా ముందుండి పని చేస్తున్నాడని నామ అభినందించారు.ఈ సందర్భంగా ఎంపీ నామతో కలసి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా నామ స్వగృహంలో మొక్కలు నాటారు మునిగంటి భార్గవ్, పాల్వంచ రాజేష్, క్రిష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ కేటాయింపులు లో దివ్యాంగులకు న్యాయం చేయాలి

**– సతీష్ గుండపునేని టివిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు**



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 16 (మనం ప్రతినిధి) :**
కొత్తగూడెంలో ఇటీవల కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో దివ్యాంగులకు ఐదు శాతం కేటాయించాలని గురువారం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ లో తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టి వి పి ఎస్) ఆధ్వర్యంలో వారి తీవ్ర అభ్యంతరాన్ని ఫిర్యాదు డబ్బాలో లిఖితపూర్వకంగా జీవో కాపీని జత చేసి ఫిర్యాదు పెట్టెలో వేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపునేని మాట్లాడుతూ కొత్తగూడెంలో హడావిడిగా సగం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ల కోసం డ్రా నిర్వహించి దానిలో దివ్యాంగులకు రావాల్సిన న్యాయబద్ధమైన ఐదు శాతం వాటాను కేటాయించకపోవడం దుర్మార్గమని అన్నారు. దివ్యాంగులకు న్యాయబద్ధమైన వాటాను అర్హులైన దివ్యాంగులకు ప్రత్యేక డ్రా నిర్వహించి అందజేయాలన్నారు. సామాన్యుడికి సైతం ఇల్లు కట్టుకోవడం సాధ్యం కాని ఈరోజుల్లో దివ్యాంగులకు ఇల్లు కట్టుకోవాలనన్న ఆలోచన కూడా రాదని అలాంటిది, మొదటిగా దివ్యాంగులకు ఆత్మగౌరవంగా జీవించేలా డబుల్ బెడ్ రూమ్లు కేటాయించలని అనేక పోరాటాల ఫలితంగా దివ్యాంగులకు ఐదు శాతం డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలనే జీవో తెచ్చినప్పటికీ దానిని అమలు చేయాలని స్వయాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారు ఆదేశాలించినప్పటికీ ఆదేశాలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ఇళ్ళను కేటాయించటం దివ్యాంగులకు న్యాయబద్ధంగా రావాల్సిన 5 శాతాన్ని కూడా అక్రమ పద్ధతిలో ఇతరులకు కేటాయించి దివ్యాంగుల నోటి కాడ కూడుని కూడా లాక్కుని తినడం సిగ్గుమాలిన చర్య అని ఇప్పటికైనా దివ్యాంగులకు పూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఐదు శాతం ఇండ్లను ముందుగా దివ్యాంగులకు కేటాయించి వారు ఆత్మగౌరవంగా జీవించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీ జేఏసీ జిల్లా కన్వీనర్ కాటి నాగేశ్వరరావు, చాంద్ పాషా, సురేష్, మౌలానా, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

**– సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి పిలుపు**

**నేలకొండపల్లి, మార్చి 16 (మనం న్యూస్) :**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని రాజారాంపేట గ్రామంలో జన చైతన్య యాత్రలను జయప్రదం కోరుతూ ఆవిష్కరించిన పోస్టర్ను పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం పార్టీ శాఖ కార్యదర్శి ముక్కరాల నరసింహారావు అధ్యక్షతన జరిగిన గ్రామ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో తగ్గించిన ఉపాధి హామీ నిధులను పెంచాలని, రైతాంగానికి ఎరువుల నిమిత్తం తగ్గించిన సబ్సిడీని పెంచాలని, పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని, ప్రజా సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాష్ట్రంలో మార్చి 17 నుండి 29 వరకు పార్టీ ఆధ్వర్యంలో జన చైతన్య యాత్రలను చేపట్టినట్లు తెలిపారు. 17న వరంగల్ లోని హనుమకొండలో యాత్ర ప్రారంభమై ఈనెల 25న నేలకొండపల్లి మండల కేంద్రానికి చేరుకుంటుందన్నారు. ఈ యాత్రలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, లౌకిక ప్రజాస్వామికవాదులు, అభ్యుదయవాదులు, కళాకారులు, కవులు, రచయితలు, అన్ని వర్గాల ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పోతనపోయిన పెరుమాళ్ళు, రైతు సంఘం మండల నాయకులు కంటు పుల్లయ్య, నాగమ్మ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




# ప్రశాంతంగా జరుగుతున్న ఇంటర్ వార్షిక పరీక్షలు

**– అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్**



**ఖమ్మం, మార్చి 16 (మనం బ్యూరో) :**
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా, ప్రశాంతంగా జరుగుచున్నట్లు అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ అన్నారు. జిల్లాలో గురువారం 13,680 మంది జనరల్ విద్యార్థులకు గాను 13,240 (96.78%) మంది విద్యార్థులు హాజరు, 440 (3.22%) మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 2,091 మంది ఒకేషనల్ విద్యార్థులకు గాను 1,962 (93.83%) మంది విద్యార్థులు హాజరు, 129 (6.17%)మంది విద్యార్థులు గైర్హాజరు అయినారని, మొత్తంగా 15,771 మంది విద్యార్థులకు గాను 15,202 (96.39%) మంది హాజరై పరీక్షలు వ్రాయగా, 569 (3.61%) మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఎక్కడా మాల్ ప్రాక్టీసు కేసులు నమోదుకానట్లు ఆయన అన్నారు. అంతకుముందు ఉదయం అదనపు కలెక్టర్ ఇల్లందు క్రాస్ రోడ్, ఎస్ఆర్ బిజీఎన్ఆర్ కళాశాల ఎదురుగా ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో పరీక్షా నిర్వహణ సరళిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పరీక్షా గదుల్లో తిరుగుతూ, పరీక్షా నిర్వహణ తీరుని నిశితంగా గమనించారు. త్రాగునీరు, టాయిలెట్స్, గదుల్లో ఫర్నీచర్, ఫ్యాన్లు, లైటింగ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. నియమ నిబంధనల మేరకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# అకాల వర్షాలు

**– రైతుకి తీరని పంట నష్టం**



**మధిర, మార్చి 16 (మనం న్యూస్):**
అకాల వర్షంతో మండలంలోని గ్రామాల్లో అకాల వర్షాలకు పంట నష్టపోయారు రైతులు ముఖ్యంగా మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం కలిగింది. మండలంలోని మల్లారం, రొంపీమళ్ళ, జాలిమూడి సిరిపురం, నిదానపురం గ్రామాల్లో మొక్కజొన్న పంట పూర్తిగా నేలకి అవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వ్యవసాయశాఖ అధికారులు వచ్చి పరిశీలించి జరిగిన నష్టాన్ని తెలియజేస్తూ ఖమ్మం కలెక్టర్ కి నివేదిక పంపాలని నష్టపోయిన రైతులు కోరుతున్నారు.

# ఖమ్మం రూరల్‌లో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్లు



**ఖమ్మం రూరల్, మార్చి 16 (మనం న్యూస్) :**
ఖమ్మం జిల్లా రూరల్ మండలం పల్లెగూడెం గ్రామంలో (సిద్ధార్థ చౌదరి) జ్ఞాపకార్థంగా జిల్లాస్థాయి..పెద్ద తండాలో (జలగం నగర్ యూత్) ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ స్థాయిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లు గురువారంతో ముగిసాయి. పల్లెగూడెం గ్రామంలో జరిగిన చివరి పోటీలో ఖమ్మం జట్టు మొదటి బహుమతిని గెలుచుకోగా.. వీరికి సిపిఐ పార్టీ నాయకులు చుండూరి కృష్ణయ్య రూ. 20 వేల 16 అందించారు. రెండో బహుమతిని పల్లెగూడెం గ్రామానికి చెందిన భాస్కర్ జట్టు గెలుపొందగా.. వీరికి లింగా వెంకట్ నారాయణ రూ .15 వేల 16లు అందించారు. అదేవిధంగా పెద్దతంలో జరిగిన చివరి పోటీలో జలగం నగర్ జట్టు మొదటి బహుమతిని గెలుపొందగా.. వీరికి వి ఏ డెవలపర్స్ అధినేత గరికపాటి ఆంజనేయ ప్రసాద్ రూ. 30వేలు అందజేశారు. రెండవ బహుమతి స్థానిక ఎస్ కె సి సి గెలుపొందగా..వారికి డాక్టర్ కూరపాటి ప్రదీప్ రూ.20వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చుండూరి కృష్ణయ్య, కళ్లెం వీరయ్య, సిపిఎం నాయకులు మునగాల లాలు బాబు, బీఆర్ఎస్ నాయకులు బానోత్ కృష్ణ , బానోత్ వీరన్న, ఆర్గనైజర్ నరేష్ యాదవ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లులు మాఫీ చేయాలని రాస్తారోకో

**మహబూబాబాద్ టౌన్, మార్చి 16 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా శనిగపురంలో ప్రభుత్వం దళితులకు ఉచితంగా అందించే విద్యుత్ బిల్లులను మాఫీ చేయాలంటూ దళిత విద్యుత్ వినియోగ దారులు రహదారి పై రాస్తారోకో చేపట్టిన సంఘటన చోటుచేసుకుంది. అధికారులకు వ్యతిరేక నినాదాలతో దళిత విద్యుత్ వినియోగదారులు హోరెత్తించారు. ఈ ఆందోళనతో రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి రాకపోకలు స్థంభించాయి. ఈ సందర్భంగా దళిత విద్యుత్ వినియోగదారుడు తక్కెలపల్లి ఎల్లయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అములు చేస్తున్న దళితులకు ఉచిత విద్యుత్ పథకంలో అధికారులు కొర్రీలు పెడుతూ బిల్లులు చెల్లించాలని ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా మీటర్లు, మోటార్లు తీసుకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు అందించే ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా 101 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగపు బిల్లులు



మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ బిల్లు కలెక్టర్లు 30 రోజులకు తప్పనిసరిగా వచ్చి మీటర్ రీడింగ్ తీసుకొని విద్యుత్ బిల్లులు ఇవ్వాలన్నారు. బిల్లు కలెక్టర్లు 40 50 రోజులకు వచ్చి మీటర్ రీడింగ్ తీసుకుంటుండడంతో ఈ ఉచిత విద్యుత్ బిల్లలకు అధనపు ఆర్ధిక భారం పడుతుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దళితులకు వచ్చే విద్యుత్ బిల్లులను మాఫీ చేయాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్‌గా పూసాల శ్రీమాన్





**తొర్రూరు, మార్చి 16 (మనం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ గా తొర్రూరు పట్టణానికి చెందిన పూసాల శ్రీమాన్ ను నియామకం చేసినట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గారు ప్రకటించారు. తొర్రూరు పట్టణానికి చెందిన పూసాల శ్రీమాన్ 1994నుండి ఏబీవీపి కార్యకర్త గా ప్రస్థానం ఆరంభించి ఏబీవీపి లో అనేక జిల్లా, రాష్ట్ర, స్థాయి భాద్యతలు విజయవంతంగా పూర్తి చేసి తొర్రూరు పట్టణంలో వందలాది మంది ఏబీవీపి కార్యకర్తలను తయారు చేసి సంస్థ పటిష్టత కోసం క్రృషి చేశారు.ఆరెస్సస్ లో ఖండ కార్యవాహ గా పనిచేశారు.పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ పార్టీ పటిష్టతకు తీవ్రంగా క్రృషి చేస్తున్న క్రమంలో పార్టీ ఆదేశించిన అనేక భాద్యతలు విజయవంతంగా నిర్వర్తించారు. ఆయన పార్టీ కి చేస్తున్న క్రృషిని గుర్తించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గారు బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ గా నియమించారు. ఈ సందర్భం గా తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం లో శాలువాలు కప్పి, మిఠాయిలు పంచి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ లో కష్టపడి పని చేసి పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారికి తగిన విధంగా గుర్తింపు ఉంటుంది అని,తన నియామకానికి క్రృషి చేసి భాద్యతలు అప్పగించి న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గారి కి, బీజేపీ జనగామ, మానుకోట, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల ధశమంత్ రెడ్డి,ఒద్దిరాజు రాంచందర్ రావు, కొండేటి శ్రీధర్ గారలకు హ్రృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, రాష్ట్ర నాయకులు లేగా రాం మోహన్ రెడ్డి, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా నాయకులు రంగు రాములు, రాం మోహన్ రెడ్డి,చింత స్రృజన్, నూనె అనిల్, మంగళపల్ళి యాకయ్య, పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్,ఎనగందుల శ్రవన్, రాపాక ప్రశాంత్, కొండా యాకన్న,గంధం రాజు, సురేష్, రవితేజ, శివ, సాయి, గణేష్,ఉదయ్,సోమ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంపు కార్యాలయం నిర్మాణ పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్

**మహబూబాబాద్, మార్చి 16 (మనం ప్రతినిధి):** కలెక్టర్ క్యాంపు కార్యాలయం నిర్మాణ పనులు నాణ్యత తో చేపట్టి వేగవంతం గా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.గురువారం ఐ.డి.ఓ.సి. ప్రాంగణంలో వెనుక నిర్మిస్తున్న కలెక్టర్ క్యాంప్ కార్యాలయ నిర్మాణ పనులను కలెక్టర్ ఆర్.అండ్ బి అధికారులు తో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... 8 కోట్లతో చేపట్టిన కలెక్టర్ క్యాంప్ కార్యాలయం తోపాటు అదనపు కలెక్టర్ల క్యాంపు కార్యాలయాలు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్మాణ పను లను వేగవంతం చేయాలని నాణ్యతతో చేపట్టాలని అధికారు లను ఆదేశించారు.కలెక్టర్ వెంట రోడ్లు భవనాల అధికారులు తానేశ్వర్ డిఇ రాజేందర్ ఉన్నారు.

# నూతనంగా ఎన్నికైన వాసవి క్లబ్ కమిటీకి సన్మానం

### – నూతన వధూవరులకు ఆశీర్వదించిన మాజీ ఎంఎల్ఏ డాక్టర్ ఎన్. సుధాకర్ రావు





**పెద్దవంగర, మార్చి 16 (మనం న్యూస్) :** నూతనంగా ఎన్నికైన వాసవి క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్ సుధాకర్ రావు సన్మానించారు, బుధవారం రోజున మండలంలో నూతనంగాఎన్నికైన వాసవి క్లబ్ చైర్మన్ మంచినీళ్ల నవీన్, ప్రధానకార్యదర్శి మాలె మోహన్ రావు,ఉపాధ్యక్షులు గుమ్మడవెల్లి వెంకటేశ్వర్ల ను మాజీ శాసనసభ్యులు డాక్టర్ సుధాకర్ రావు వడ్డేకొత్తపల్లి స్వగ్రామంలో శాలువాలతో సన్మానం చేశారు, అనంతరం సన్నూర్ ఎక్స్ రోడ్డు దగ్గర రెడ్డి గార్డెన్ లో వడ్డేకొత్తపల్లి వాస్తవ్యులు గ్రామ లైన్మెన్ కేశబోయిన భోజాలు మంగమ్మ దంపతుల తృతీయ కుమారుడు శ్రీనివాస్ శిరీషల వివాహ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్ సుధాకర్ రావు హాజరై అక్షింతలు వేసి దీవించారు,ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు అయిలయ్య, మాజీ ఎఫ్ ఎ సి ఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, రైతు కోఆర్డినేటర్,తంగెళ్లపల్లి మల్లికార్జునాచారి,ఉప సర్పంచ్‌జి మొర్రిగాడుదుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు మద్దెల గురువయ్య,గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కేశబోయిన కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి గుండు శ్రీనివాస్, వార్డ్ సభ్యులు దంతలపల్లి జనార్దన్, పల్లె మల్లేష్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుల్లపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## ఆరోగ్యం పట్ల శ్రద్ధగా ఉండాలి



**తొర్రూరు, మార్చి 16 (మనం న్యూస్) :** గ్రామీణ ప్రాంతాలకు చెందిన గర్భిణి, బాలింత, ఇతర మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ఉండాలని సర్పంచ్ మోత్కురి రవీంద్రాచారి, ఐసిడిఎస్ ఏసీడి పిఓ ఇందిరమ్మ కోరారు. గురువారం మండలంలోని గుర్తురు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళ, చిన్న పిల్లలు, అన్ని వర్గాల ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే పండ్లు, కోడిగుడ్లు, పప్పు దినుసులు, ఆకుకూరలు వంటి పోషక ఆహార పదార్థాలను ఎక్కువగా తినాలని కోరారు. అనంతరం పౌష్టికారాహారం, పండ్లు, పాలు, కోడిగుడ్లు, వెయింగ్ మిషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గౌసియా, ఎంపిటిసి మేరుగు మాధవి రమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి నరేష్, చైల్ వెల్ఫేర్ ప్రతినిధి వెంకటేష్, అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, మల్లికాంబ, ఏఎన్ఎం రామాంజనేయ దేవి, ఆయాలు, ఆశ వర్కర్లు, గర్భిణీ, బాలింత, మహిళలు, చిన్నపిల్లలు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా విద్యా బోధన



**పెద్దవంగర, మార్చి 16 (మనం న్యూస్ ) :** విద్యార్థులు తను చదువు కుంటున్న పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యా యులుగా మారి విద్యా బోధన చేశారు, గురువారం రోజున మండలం లోని రామచంద్రు తండా ప్రాథమిక పాఠశాలలో స్వయం సపరిపాలన ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంఈఓ గా దీవెన , ప్రధానోపాధ్యాయులుగా వర్ష, ఉపాధ్యాయులుగా రిషిత, ఐశ్వర్య, చరణ్,యశ్వంత్,జగదీశ్వర్లు విద్యా బోధన చేశారు, అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిక్కాల సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నేర్పే పాఠాలు జీవితకాలం గుర్తుండిపోయే విధంగా ఎంతో సగర్వంగా చెప్పడం జరుగుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదువుకుని అభివృద్ధి చెంది,మరొకరికి ఆదర్శవంతంగా నిలవాలని సూచించారు, ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు గుర్రం శేఖర్, పాఠశాల సిబ్బంది వెంకన్న, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వన నర్సరీని పరిశీలించిన ఎంపీఓ సత్యనారాయణ



**పెద్దవంగర, మార్చి 16 (మనం న్యూస్ ) :**తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న గ్రామాలు పచ్చదనంతో ఉండాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో ఏర్పాటుచేసిన వన నర్సరీలను ఎంపీఓ సత్యనారాయణ పరిశీలించారు, మండలంలోని పోచారం,వడ్డెకొత్తపల్లి గ్రామాలలో పర్యటిస్తూ నర్సరీలలో పెంచుతున్న మొక్కలకు సంరక్షణ బాధ్యతాయుతంగాఉండాలని నర్సరీ సిబ్బందులకు సూచించారు, మొక్కలను ఎంత ఆరోగ్యకరంగా పెంచితే మనం నాటిన తర్వాత ఆ మొక్కలు అంతే ఆరోగ్యకరంగా ఎదుగుతాయని, ప్రతి ఒక్క మొక్కను కంటికి రెప్పలాగా సంరక్షించుకునే బాధ్యత మనందరిపై ఉన్నదని గుర్తు చేశారు, ప్రభుత్వం ఎన్నో డబ్బులు ఖర్చు పెట్టి మన గ్రామాలలోనే నర్సరీలను ఏర్పాటు చేసిందని, దానికనుగుణంగా ప్రతి ఒక్కరూ గ్రామాన్ని పచ్చటి వాతావరణంలో ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శివరాత్రి మురళి, ఫీల్ అసిస్టెంట్ ఎనగందుల హరీష్, నర్సరీ వాచర్లు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, మార్చి 16 (మనం ప్రతినిధి):**జిల్లా కేంద్రంలోని ఎస్.వి. డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలను జిల్లా కలెక్టర్ శశాంక గురువారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహణ తీరును పరిశీలించారు.అనంతరం కలెక్టర్ శశాంక మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, మాల్ ప్రాక్టీసు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదివి నిర్మల మనస్సుతో పరీక్షలకు హాజరు కావాలని భయాందోళనలకు గురికాకుండా పరీక్షలు రాసి రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లాను మొదటి స్థానంలో నిలుపాలన్నారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, పాల్గొన్నారు.




## ఎస్.బి.ఎం ఫేస్-2 సాధనకు కృషి చేయాలి

### - ఎంపిపి మూడు శివాజీ చౌహాన్

**గార్ల, మార్చి 16 (మనం న్యూస్) :** స్వేచ్ఛా భారత్ మిషన్ ఫేస్-2 సాధనకు ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ సర్పంచ్ లు కార్యదర్శులు కృషి చేసి జిల్లాకు గార్ల మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలని గార్ల మండల ఎంపిపి మూడు శివాజీ చౌహాన్ కోరారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గార్ల మండల కేంద్రములోని స్థానిక రైతు వేదికలో అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్ లకు, కార్యదర్శులకు, ఫీల్ అసిస్టెంటులకు, అంగన్ వాడీ టీచర్లకు, ఆశా కార్యకర్తలకు ఎస్.బి.ఎం ఫేస్ -2 పై 3 రోజుల అవగాహన శిక్షణా తరగతులను ఎస్.బి.ఎం.జిల్లా కోఆర్డినేటర్లు రవికుమార్, శ్రావణ్ లు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి శివాజీ చౌహాన్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో ఘనపదార్ధాల నిర్వహన, మురుగు నీరు నిర్వహణ వంటి కార్యక్రమాలలో గ్రామ పెద్దలను భాగస్వాములుగా చేసుకొని ఓ.డి.ఎఫ్ ప్లస్ గ్రామ పంచాయతీలుగా ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలను కోరారు. మురుగునీరు రోడ్లపైకి రాకుండ ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి మురుగునీరు ఇంకుడు గుంతలకు వేళ్ళేళ చూసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గార్ల సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, డి ఆర్ డి ఏ అంబుట్స్ మెన్ అబ్జర్వర్ ఆదమ్, ఎంపిడిఓ రవిందర్, ఎంపిఓ రజిని, ఏపిఓ సజన్ స్వరూప్ ఇరవై గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంటులు, అంగన్ వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయొద్దు

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజన్న

**మరిపెడ, మార్చి 16 (మనం న్యూస్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే మానుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మరిపెడ మండలం ఆనేపురం గ్రామ శివారు వెంకట్ నాయక్ తండ లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడారు. ఈ సారి కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీకి 30 వేల కోట్లు తగ్గించి కూలీల నోట్లో మన్ను కొట్టారని, ఉపాధిని నిర్వీర్యం చేయుటకు ఉపాధికార్డుకు ఆధార్ కార్డు లింక్ చేసి కూలీలను ఉపాధి పనికి దూరం చేయటానికి పూనుకుంటున్నారన్నారు. ఉపాధికి రెండు లక్షల కోట్లు కేటాయించాలని ప్రతి సంవత్సరం కుటుంబానికి 200 పని దినాలు కల్పించాలని రోజు వేతనం 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి విధానాలను నిరసిస్తూ మార్చి 17న సాయంత్రం ఐదు గంటలకు మహబూబాబాద్లో జరిగే జన చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు గుగులోత్ అరుణ, సుజాత, భూక్య రామ్లాల్, జరుపుల లాల్య, రమేష్, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ బరిలో ద్విముఖ పోటీయే..

**మహబూబాబాద్ టౌన్, మార్చి 16 (మనం న్యూస్)** : మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్ని పార్టీలు, ఎంత మంది బరిలో ఉన్నారో చూద్దాం. అధికార పక్షం నుంచి చూస్తే ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే శంకర్ నాయక్ గట్టి పోటీ మీద ఉండగా అధికార పక్షం నుంచే మరో నేత బారాస మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు పోటీకి వస్తుండడం అధికార పక్షానికి కొంత నెగిటివ్ గా మారింది ఇక అధికార పక్షానికి పోటీ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ గట్టి పునాది వేసుకుంటుంది. కాంగ్రెస్ నుంచి మురళి నాయక్ బరిలో నిలవనుండగా అక్కడ కూడా మరో ఇద్దరి నుంచి ముగ్గురు నేతలు సీటు కోసం యత్నిస్తుండడం కాంగ్రెస్ పార్టీకి కూడా కొంచెం తికమకలో పెట్టేటట్లు కనిపిస్తున్నారు జాతీయ నేత అయిన బెల్లయ్య నాయక్ మరో మహిళా నేత కూడా సీటు ఆశిస్తుండడం విపక్షానికి కొంచెం ఇబ్బందుల్లో పెట్టేట్లుంది చివరి నిమిషం వరకు కాంగ్రెస్ పార్టీలో బీఫామ్ ఎవరికి ఇస్తారో తెలియక నేతలు ప్రచారానికి కూడా పోకపోవడం ఆ పార్టీ ఓటు బ్యాంకు కొంత ఇబ్బందుల్లో పడుతుంది ఇక మరొక పార్టీ అయినా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రస్తుత జిల్లాలో మాత్రం దాని ఉనికినీ కాపాడుకోవడానికి ఏదో నామమాత్రంగా కార్యక్రమాలూ చేస్తూ అధిష్టానం దృష్టి పడకుండా తూ తూ మంత్రంగా నడిపిస్తున్నారు ఆ పార్టీ జిల్లా నేతలు.

మొత్తానికి మహబూబాబాద్ నియోజకవర్గం లో గెలుపు ఎవరిని వరిస్తుందో ఎవరు అధిష్టానం మెప్పు పొంది సీటు సంపాదిస్తారో మహబూబాబాద్ ప్రజలు ఎవరికి మద్దతు ఇస్తారో రానున్న ఎన్నికలలో గెలుపు వాకిట్లో నిలిచే నాయకుడు ఎవరో వేచి చూడాల్సిందే...

# ఉపాధి హామీ పనులు ప్రారంభం

### కూలీలకు అన్ని వసతులు కల్పించాలి

### - నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి

**పెద్దవంగర, మార్చి 16 (మనం న్యూస్)** : ఉపాధి హామీ పనులను నేషనల్ హ్యూమన్ రైట్స్ కుమ్మరి రామ్మూర్తి ప్రారంభించారు, గురువారం రోజున మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పనులను ఫీల్ అసిస్టెంట్ ఎనగందుల హరీష్ తో కలిసి ఎన్ హెచ్ ఆర్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు, ఈ సందర్భంగా చైర్మన్ రామ్మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధిని కల్పిస్తూ, ఆర్థిక వెసులుబాటును కల్పించడం కోసం వెనుకబడిన ప్రజలకు పనిని కల్పించడం చాలా సంతోషకరమని, ఉపాధి కూలీల కోసం ఏర్పరచుకున్నటువంటి హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని చెప్పకనే చెప్పడం జరిగింది, ఉపాధి కూలీలకు సమయానికి కూలి డబ్బులు రాక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, చాలీచాలని కూలీరేట్లతో ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయని,కూలీ లు వేసవికాలం దృష్ట్యా ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి తొందరగా పని చేసుకుని వెళ్లాలని సూచించారు, ప్రతి ఒక్క కూలి సరిపడ వేతనం వచ్చే



విధంగా పని చేసుకోవాలని సూచించారు, ఇంతకు ముందున్న ప్రభుత్వాలు కూలీలకు గడ్డపార,నీడ కోసం పట్టాలు, ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందించేవారు, ప్రభుత్వాలు ఇప్పుడుఎందుకు విస్మరించాయని ప్రశ్నించారు, కాబట్టి ప్రభుత్వాలు కూలీలకు అన్ని రకాల వసతులను కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సీనియర్ మేటు వల్లపు సంతోష్ కుమార్, బారాజు రాజు, పాక లింగయ్య, సింగిటపు అహల్య, బొల్లు కేతమ్మ, కుమ్మరి అనూష, పాక మమత, బారాజు శ్రీలత, అరుణ, లింగమ్మ, ఉప్పమ్మ, ఇందిరమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో కుండపోత వర్షం

**గార్ల, మార్చి 16 (మనం న్యూస్)** : మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో గురువారంనాడు కుండపోతగా వర్షం కురిసింది. ఆకస్మికంగా ఒక్కసారి కుండపోత వర్ష కురవడంతో మండలంలో పలు రోడ్లు జలమయం అయాయి.స్దానిక నెహ్రూ సెంటర్ లో కుండపోత వర్షానికి మురుగు నీరు అంత రోడ్డుపైకి చేరడంతో ప్రజలు వహన దారులు కొంత అసౌకర్యానికి గుర్రైయ్యారు. ఒక్క హఠాత్తుగా భారీ వర్షం పడటంతో మిర్చి పత్తి రైతులు ఆందోళనకు గురికాగా వరి రైతులు మాత్రం



నీళ్ళు లేక ఎండిపోతున్న వరి పంటలకు ప్రాణం పోసిందని ఆనందం వ్యక్తం చేశారు.

# పేపర్ లీకేజీ ఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### .......సిట్టింగ్ జడ్జిచే విచారణ జరుపాలి..పలు విద్యార్థి సంఘాల డిమాండ్

**గార్ల, మార్చి 16 (మనం న్యూస్)** : అవినీతికి పాల్పడిన అధికారులను తొలగించి, టీ.ఎస్.పి.ఎస్.సి. బోర్డును ప్రక్షాళన చేయాలి విద్యార్థి సంఘాలైన ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు నాయకులు గురువారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీ.ఎస్.పి.ఎస్.సి. నిర్వహిస్తున్న వివిధ పోటీ పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీ ఘటనలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే సమగ్ర విచారణ జరిపి, కారకులను కఠినంగా శిక్షించాలని కోరారు. పేపర్ లీకేజీ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించి, అవినీతికి పాల్పడిన అధికారులను తొలగించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. టి.ఎస్.పి.ఎస్.సి. బోర్డును తక్షణమే ప్రక్షాళన చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా టి ఎస్ పి ఎస్ ద్వారా ఉద్యోగం నోటిఫికేషన్లు వెలువడిన తర్వాత రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థి, నిరుద్యోగులు అహర్నిశలు కష్టపడి ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ఉద్యోగమే ద్వేయంగా సంసిద్దం అవుతుంటే పేపర్ లీకేజీ ఘటనలు చోటు చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. కెసిఆర్ కి విద్యార్థులు ,నిరుద్యోగుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న




తక్షణమే ప్రభుత్వం స్పందించి టీ.ఎస్.పి.ఎస్.సి. ఆధ్వర్యంలో ఇప్పటివరకు నిర్వహించిన వివిధ పోటీ పరీక్షలన్నింటిపై సిట్టింగ్ జడ్జి చే సమగ్ర విచారణ జరిపించాలన్నారు. లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్,పిడిఎస్ యు మండల కార్యదర్శి మహేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బాదం రాకేష్, ఆయా సంఘాల నాయకులు తోకల ఉదయ్,అనిల్, క్రాంతి, పవన్, సతీష్ ,కుమార్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి : కలెక్టర్



**మహబూబాబాద్, మార్చి 16 (మనం ప్రతినిధి):** వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ప్రజలకు సరిపోను స్వచ్ఛమైన త్రాగునీరు అందించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.గురువారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై మండల స్థాయి అధికారులు మిషన్ భగీరథ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన గృహాలకి కనెక్షన్లు ఇవ్వచ్చని పాత ఇళ్ళకి కోరుకున్న అదనపు కనెక్షన్లు వేసవిలో ఇవ్వరాదన్నారు.వాటర్ ట్యాంకులను ప్రతి పది రోజులకు శుభ్రం చేయిస్తూ రిజిస్టర్లో నమోదు చేసి ప్రజాప్రతినిధుల సంతకాలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ అధికారులు తెలిపిన విధంగా క్లోరినేషన్ కొరకు పదివేల లీటర్ల నీళ్లకు 50 గ్రాముల బ్లీచింగ్ పౌడర్ కలిపి క్లోరినేషన్ చేసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ నుండి క్లోరోస్కోప్ లను కొనుగోలు చేసుకోవాలని క్లోరినేషన్ పర్సంటేజ్ ను పరిశీలించుకోవాలన్నారు.నీటి సరఫరాలో లీకేజీలు లేకుండా సరిచేసుకోవాలని నీటి చౌర్యాన్ని కూడా అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు.అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వేసవిలో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో ప్రజలు చేసే ఫిర్యాదుకు మిషన్ భగీరథ అధికారులు పంచాయతీ సెక్రెటరీ మండల స్థాయి అధికారులు సమిష్టిగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు మండల స్థాయిలో కూడా ప్రజలకు వేసవి నీ దృష్టిలో పెట్టుకొని నీటిని వృధా చేయకుండా అవగాహన పరచాలన్నారు. అధికారులు టీం వర్క్ గా పని చేస్తేనే చివరి వరకు త్రాగునీరు ఇవ్వగలుగుతామని కలెక్టర్ తెలియజేశారు.సెగ్రికేషన్ షెడ్ ల కు వాటర్ కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు వైకుంఠధామాలకు కూడా త్రాగునీటి కనెక్షన్లు ఇవ్వాలన్నారు.తొర్రూరు డివిజన్లో ఉన్న చర్లపాలెం గుర్తూరు ఖంటాయపాలెం వెలికట్టే తదితర ప్రాంతాలలో వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి కొరత లేకుండా అధికారులు పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు.ఉపాధి హామీ పనులను సమీక్షిస్తూ వ్యవసాయ పనులు లేనందున ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని అత్యధిక పనులు చేపట్టే విధంగా అధికారులు ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ చేపట్టే పనులు త్వరితగతిన పూర్తి చేసి బిల్లుల చెల్లింపులకు నివేదికల ను సమర్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ జెడ్పిసీఈవో రమాదేవి పంచాయతీరాజ్ ఈ ఈ సురేష్ మిషన్ భగీరథ గ్రిడ్ ఈ ఈ సురేందర్ ఇంట్రా ఈ ఈ కృష్ణారెడ్డి డి.ఆర్ డి ఓ సన్యాసయ్య, శిక్షణ కలెక్టర్ పింకేష్ కుమార్ పంచాయతీ అధికారి ధన్ సింగ్, ఎంపీడీవోలు ఎంపిఓలు మిషన్ భగీరథ పంచాయతీరాజ్ డీ ఈ లు ఏఈ లు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గ్రంథ సేకరణ కార్యక్రమం



**మహబూబాబాద్, మార్చి 16 (మనం ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఈనెల 17వ తేది నుండి గ్రంథసేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, కార్యదర్శి టి. శ్రీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని మేధావులు, పుస్తక ప్రియులు, రచయితలు, కవులు, కళా కారులు, అభ్యుదయవాదులు, ప్రగతిశీలవాదులు, ప్రచురణ కర్తలు, పుస్తక విక్రేతలు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు, విద్యావంతులు తమ వద్ద ఉన్న పుస్తకాల ర్యాక్ లలో పరిమితం కాకుండా జిల్లాలో ఉన్న 14 గ్రంథాలయాలైన మహ బూబాబాద్, ఇనుగుర్తి, కేసుమద్రం, నెల్లకుదురు, తొర్రూర్, దంతా లపల్లి, డోర్నకల్, గార్ల, గూడూరు, కొత్తగూడ, మరిపెడ గ్రంథా లయాలకుపుస్తకదానం చేసి భావితరాలకు ఉపయోగపడాలని వారు కోరారు. అమూల్యమైన పుస్తకాల పేజీలు కూడా బజారులో మిఠాయి పొట్లాలు కట్టుకోవడమో, చిత్తు కాగితం క్రింద ఉపయోగించుకోవడమో, అమ్ముకోవడమో, చెత్తకుప్పలో పడవేయడం జరుగుతోందని, మరికొన్ని చోట్ల విలువైన పుస్తకాలు చెదలు పట్టి పనికిరాని స్థితికి చేరుకుంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో విలువైన గ్రంథాలు గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని భావితరాలకు విజ్ఞానాన్ని అందించే విలువైన పుస్తకాలు జిల్లాలో ఆయా గ్రంథాలయాల్లో బహూకరించి గ్రంథాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా వాసులను వారు కోరారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమించడం నేరం

## – మరిపెడ తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్



**మరిపెడ, మార్చి 16 (మనం న్యూస్):** ప్రభుత్వ భూములను ఆక్రమించటం నేరమని, పట్టాలు కలిగి ఉంటే కార్యాలయానికి వచ్చి సక్రమంగా పొందాలని అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో కట్టడాలు నిర్మించరాదని మరిపెడ తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ హెచ్చరించారు. గురువారం మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని పీఏసీఎస్ గోదాం సమీపంలో మరిపెడకు చెందిన దళితులు ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడుతుండగా క్షేత్ర స్థాయికి వెళ్లి నిలిపివేశారు. అనంతరం వారితో మాట్లాడుతూ మరిపెడ కొత్తగా ఏర్పడిన మునిసిపాలిటీ అని దీని అభివృద్ధి కోసం ప్రభుత్వ భూములను వివిధ భవనాలకు కేటాయించటం జరిగిందన్నారు. అందులో భాగంగానే పీఏసీఎస్ గోదాం సమీపంలోని ఈ మూడెకరాల 465సర్వే నెం గల భూమిలో మరిపెడకు మంజూరైన కోర్టు తదితర కార్యాలయాల నిర్మాణానికి మంజూరు చేయటం జరిగిందన్నారు. రికార్డుల్లో ప్రభుత్వ భూములుగా నమోదై ఉన్న స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు చేయరాదని, నిబంధనలు ఉల్లఘించి నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామన్నారు. పట్టాలు ఉంటే తీసుకుని కార్యాలయానికి వచ్చి రికార్డు చేసుకుని జిల్లా అధికారిని కలిసి అర్జీ పెట్టుకోవాలని సూచించారు.

**ఇనాం పట్టా కలిగిఉన్నాం: మరిపెడ దళితులు...........**

ఈ భూమిపై తమకు హక్కులు ఉన్నాయని, భూముల తాలూకా ఇనాం పట్టాలు ఉన్నాయని ఫీల్ మీదకి వచ్చిన తహసీల్దార్కు మరిపెడ దళితులు వివరణ ఇచ్చారు. ఈ స్థలంలో నిరుపేదలైన దళితులం ఇళ్లు నిర్మించుకుంటామని, తమ తాతల పేరుతో ఉన్న ఈ భూములను తమకు కేటాయించాలని, గుడి నిర్మాణాన్ని చేసుకుంటామన్నారు.

# జాతీయ స్థాయిలో కీర్తిబావుటా ఎగురవేస్తున్న జిల్లా విద్యార్థులు



**మహబూబాబాద్ మార్చి 16(మనం ప్రతినిధి):** ఇన్స్పైర్ మనక్ 9 వ జాతీయ అవార్డులలో స్థానం పొందిన మహబూబాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థులు నక్క భవాని,ఎడ్ల నాని లను జిల్లా కలెక్టర్ శశాంక శాలువాతో పుస్తకాలు అందించి ఘనంగా సన్మానించారు .ఏప్రిల్ 10 నుండి 13 వరకు రాష్టపతి భవన్ డిల్లీ లో నిర్వహించబడే ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రేన్యూర్షిప్ లో పాల్గొననున్నారు. జాతీయ స్థాయిలో ఎంపిక చేయబడిన 60 ఎగ్జిబిట్స్ లలో జిల్లా విద్యార్డులు స్థానం సంపాదించడం విశేషం. తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపిక కాబడిన 8 ప్రదర్శనలలో జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్డులు ఎంపిక కాగా ఈ సందర్భంగా విద్యార్డులను, గైడ్ టీచర్లను వారి తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ కె.శశాంక ప్రత్యేకంగా వారి చాంబర్లో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ విద్యార్థులకు హామీ ఇచ్చారు జిల్లాకు మంచి పేరు తేవాలని తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రామారావు, జిల్లా సైన్స్ అధికారి జి.అప్పారావు పాల్గొనగా వారిని కూడా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

# అధికార మార్పిడి తప్ప పేదల బ్రతుకుల్లో మార్పు రాలేదు

## సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు మిరియాల రంగయ్య



**ఇల్లందు మార్చి 16 (మనం న్యూస్) :** ఇల్లందు సిపిఐ పార్టీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం విఠల్ రావు భవన్ లో నిర్వహించారు. ఈసమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు మిరియాల రంగయ్య పాల్గొని మాట్లాడుతూ పేద వర్గాల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ఇంటి స్థలాలు ఉన్నవారికి ఇండ్ల నిర్మాణానికి రూ.3 లక్షల పథకం అమలు చేయాలని వారు డిమాండ్ చెశారు. రాష్ట్రంలో అధికార మార్పిడి జరుగుతుంది తప్ప పేదల బ్రతుకుల్లో మార్పులు జరగడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నో ఏండ్లుగా పేదలకు ఉండేందుకు గూడు,కూడు కల్పించే విషయంలో పాలకులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు అని ఆయన అన్నారు. పేదల పక్షాణా అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేయించే విదంగా ఇల్లందు మున్సిపాలిటీ పరిదిలొ మండల పరిదిలొ ఇంటింటికి సిపిఐ కార్యక్రమం చేపట్టనునట్లు తెలిపారు. సిపిఐ ఇంటింటికి కార్యక్రమాన్ని పార్టీ ప్రజాసంఘాల ప్రజలతొ మమేకమై విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు వారు పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ,మండల కార్యదర్శులు బందం నాగయ్య, ఉడుత ఐలయ్య, వడ్ల శ్రీనివాస్, శంషుద్దిన్, బొప్పిశెట్టి సత్యనారాయణ, బజారు ఆంజనేయులు, వళి, బంటు యాదగిరి, బొల్లి కొమరయ్య, జంగపల్లి మోజెస్, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# టి ఎస్ పి ఎస్ సి పేపర్ లీక్ పై సిబిఐ తో విచారణ జరిపించాలి

## టిఎన్ఎస్ఎఫ్ రాష్ట నాయకులు చాందావత్ రమేష్ బాబు డిమాండ్..



**ఇల్లందు మార్చి 16 (మనం న్యూస్):** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారం ఆందోళన కలిగిస్తుందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు ఆందోళన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజ్ ఘటనపై సిబిఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లందు తెలుగుదేశం కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు రమేష్ బాబు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీకేజీ లక్షలాదిమంది నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఎంతో కష్టపడి లక్షలాది రూపాయలు వెచ్చించి కోచింగ్ సెంటర్లో కోచింగ్లు తీసుకుంటున్న నిరుద్యోగులు ఈ సంఘటన ద్వారా వారు మరింత ఆందోళనకు గురవుతున్నారని.డబ్బు అధికారం పలుకుబడి ఉన్న వ్యక్తులు ఇలా అడ్డదారులలో ఉద్యోగం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజ్ వ్యవహారంలో ఎంతటి వారు ఉన్నా ఏంతటి అధికారులు ఉన్నా తప్పకుండా వారిని శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో టిఎన్ఎస్ఎఫ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు..



# 'పూర్ణకంటి'కి నీ తోడు పరామర్శ..

**వైరా, మార్చి 16 (మనం న్యూస్) :** వైరాకు చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు పూర్ణ కంటి రామారావును నీ తోడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామ మనోహర్, సభ్యులు వల్లెపు రాము పరామర్శించారు .ఇటీవల కంటి సమస్యతో బాధపడుతున్న రామారావు కంటి ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలిసి వైరాలోని ఎనిమిదో వార్డులో ఆయన స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. త్వరలో పూర్తి ఆరోగ్యం పొంది ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు పూర్ణ కంటి రామారావును కోరారు..